ప్రజాశక్తి

శనివారం 9 మార్చి 2024 8 పేజీలు

గుంటూరు పల్నాడు

కోటప్పకొండ వద్ద విద్యుత్ ప్రభలు

శైవక్షేత్రాల కిటకిట

గుంటూరు, పల్నాడు జిల్లాల్లో వైభవంగా మహాశివరాత్రి తిరునాళ్ల

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

మహాశివరాత్రి సందర్భంగా గుంటూరు, పల్నాడు జిల్లాలోని శైవక్షేత్రాలకు సందర్శకులు భారీగా తరలివచ్చారు. ఉమ్మడి జిల్లాలోని పలు శైవక్షేత్రాలు సందర్శకులతో కిటకిటలాడాయి. కోటప్పకొండ, అమరావతి, గోవాడ, క్వారీ, సత్రశాల, దైద తదితర శైవక్షేత్రాల్లో శుక్రవారం తెల్లవారుజాము నుంచి అర్ధరాత్రి వరకు వరకు రద్దీ కొనసాగింది. ఉమ్మడి గుంటూరు, ప్రకాశం, తెలంగాణ జిల్లాల నుంచి కోటప్పకొండకు జనం పెద్ద సంఖ్యలో తరలి వచ్చారు. లక్షలాదిగా తరలి వచ్చిన సందర్శకులతో కోటప్పకొండ కిక్కిరిసింది. కొండ కింద భాగంలో 20కుపైగా విద్యుత్ ప్రభలు యాత్రికులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ప్రభల వద్ద సాంస్కృతిక కార్యక్రమాలు సందర్శకులను ఆలరించాయి. సందర్శకుల కోసం జిల్లా వ్యాప్తంగా ఆర్‌టిసి ప్రత్యేక బస్సులు నడిపింది. 700 బస్సులను ప్రయాణికులకు అందుబాటులోకి తెచ్చింది. పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్

▶ 2లో

రిలే దీక్షలనుప్రాంరభిస్తున్న సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య

మార్కెట్ ధర ప్రకారమే పరిహారమివ్వాలి

- ప్రభుత్వం స్పందించకుంటే ఎన్నికల్లో మూల్యం తప్పదు
- కోల్డ్ స్టోరేజీ అగ్ని ప్రమాద బాధిత రైతుల రిలేదీక్షల్లో సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి గంగయ్య

ప్రజాశక్తి - దుగ్గిరాల, వేమూరు

శుభం మహేశ్వరి కోల్డ్ స్టోరేజ్ అగ్ని ప్రమాద బాధిత రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ.6,850 మద్దతు ధర లెక్కన కాకుండా ప్రస్తుతమున్న మార్కెట్ ధర ప్రకారం రూ.14 వేల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని సిపిఎం బాపట్ల జిల్లా కార్యదర్శి సిహెచ్ గంగయ్య డిమాండ్ చేశారు. ప్రభుత్వ అధికారులు, ప్రజాప్రతినిధులు ఇందుకు బాధ్యత తీసుకోవాలన్నారు. దుగ్గిరాలలోని బాధిత పసుపు రైతులు చేపట్టిన రిలేదీక్షలు 8వ రోజుకు చేరాయి. శుక్రవారం దీక్షలను గంగయ్య ప్రారంభించి మాట్లాడారు. బాధిత రైతుల్లో ఎక్కువమంది గుంటూరు, బాపట్ల జిల్లాల వారని, ఈ రెండు జిల్లాల కలెక్టర్లు చొరవ చేసి ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లాలని కోరారు. ప్రమాదం జరిగి 50 రోజులు కావొస్తున్నా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందన సరిగా లేదని, రైతుల పట్ల ప్రభుత్వ వైఖరికి ఇది అద్దం పడుతోందని విమర్శించారు. ఆరుగాలం శ్రమించి పండించిన పంటను మంచి ధర వచ్చాక

▶ 2లో

బిజెపితో టిడిపి, జనసేన పొత్తు

రాష్ట్రానికి అంధకారమే

- గ్యాస్ ధర తగ్గింపు కంటితుడుపు చర్య : వి.శ్రీనివాసరావు
- సిపిఎం మహిళా ప్రణాళిక ఆవిష్కరణ

వార్త మెయిన్‌లో

టిడిపి నేతల్లో దిగులు, గుబులు

బిజెపి పొత్తుతో ఇబ్బందులపై తర్జన భర్జన - మైనార్టీల ఓట్లపై అయోమయం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

రానున్న ఎన్నికల్లో బిజెపితో కలిసి పోటీ చేయాలని టిడిపి అధినేత చంద్రబాబు తీసుకున్న నిర్ణయంపై ఆ పార్టీ నేతల్లో అంతర్మథనం జరుగుతోంది. బిజెపితో పొత్తు పెట్టుకుంటే మైనార్టీల ఓట్లు దూరమవుతాయని ఆ పార్టీ నాయకులు మధన పడుతున్నారు. ప్రధానంగా గుంటూరు, పల్నాడు జిల్లాల పరిధిలో మొత్తం 14 అసెంబ్లీ స్థానాల్లో ముస్లిములు, క్రిస్టియన్లు గణనీయమైన సంఖ్యలో ఉన్నారు. గుంటూరు లోక్‌సభ పరిధిలో గుంటూరు తూర్పు, పశ్చిమ, తెనాలి, పొన్నూరు, మంగళగిరి నియోజకవర్గాల్లో మైనార్టీ ఓట్లు కీలకం. పట్టణ ప్రాంతాల్లో వైసిపి ప్రభుత్వ వ్యతిరేక ఓటు అధికంగా ఉందని సర్వే సంస్థలు వెల్లడిస్తున్న నేపథ్యంలో బిజెపితో పొత్తు వ్యవహారం టిడిపికి పార్టీకి ఇబ్బందికరంగా మారింది. వేర్వేరు కారణాల వల్ల వైసిపికి దూరమైన వర్గాల్లో మైనార్టీలు, క్రిస్టియన్లు కూడా ఉన్నారు. ఈ ఓట్లను టిడిపికి అనుకూలంగా మల్చుకోవచ్చని టిడిపి నేతలు భావించగా బిజెపితో పొత్తు వీరి ఆశలపై నీళ్లు చల్లింది. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఉన్న ఆయా తరగతుల ఓటర్లు టిడిపి, జనసేన, బిజెపి కూటమి వైపు వెళ్లడానికి ఇష్టం లేకపోతే అనివార్యంగా 'ఇండియా' ఫోరం వైపు దృష్టి సారించే అవకాశం ఉంది.

మణిపూర్ రాష్ట్రంలో జరిగిన అల్లర్లపై టిడిపి, వైసిపి మౌనం దాల్చడం వల్ల ఇప్పటికే మైనార్టీలకు చెందిన ఆయా సామాజిక తరగతులు వైసిపికి దూరమయ్యాయి. 'ఇండియా' ఫోరంలో కీలకమైన కాంగ్రెస్ ప్రభుత్వ వ్యతిరేక ఓట్లను ఆకట్టుకునే అవకాశం ఉంది. అంతేగాక రాష్ట్ర విభజన చట్టంలోని హామీల అమలులో బిజెపి ప్రభుత్వం తీరుపై ప్రజల్లో తీవ్ర అసంతృప్తి ఉంది. రాజధానిని వైసిపి ప్రభుత్వం నీర్వీర్యం చేస్తుంటే కేంద్ర ప్రభుత్వం నాలుగేళ్లుగా ఏమీ చేయలేకపోగా పరోక్షంగా రాష్ట్ర ప్రభుత్వానికి సహకరించారనే అసంతృప్తి గుంటూరు లోక్‌సభ పరిధిలోని ప్రజల్లో తీవ్రంగా ఉంది. విభజన చట్టం హామీలను పట్టించుకోకపోవడం, ప్రత్యేక హోదా విషయంలో మోసం చేశారనే భావన

▶ 2లో

లారీకింద పడి ఇద్దరు కార్పెంటర్లు మృతి

ప్రజాశక్తి - దాచేపల్లి

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు కార్పెంటర్లు దుర్మరణం పాలైన ఘటన దాచేపల్లి మండలం తంగెడ వద్ద శుక్రవారం చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. మండల కేంద్రమైన మచవరానికి చెందిన సయ్యద్ జమాల్ (50), మాచవరం మండలంలోని వేమవరానికి చెందిన ఎస్‌కె జానిబాష (45) ఇద్దరూ మాచవరంలోని ఓ పౌండ్రీలో కార్పెంటర్లుగా పని చేస్తున్నారు. శుక్రవారం మహాశివరాత్రి సందర్భంగా పౌండ్రీకి సెలవు కావడంతో వీరిద్దరూ ద్విచక్ర వాహనంపై తెలంగాణ వైపు వ్యక్తిగత పనులపై వెళ్తున్నారు. ఇదే సమయంలో తెలంగాణలోని నాగార్జున సిమెంట్ ఫ్యాక్టరీకి చెందిన సిమెంట్ లోడు లారీని మృతులు ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహనం భవ్య సిమెంట్ ఫ్యాక్టరీ గేటు ఎదుట వద్దకు రాగానే ఓవర్‌టేక్ చేస్తుండగా బైక్ అదుపుతప్పి స్కిడ్ కావడంతో బైక్ నడుపుతున్న జానీబాష, వెనక కూర్చున్న జమాల్ కిందపడి పోయారు. వారిపై లారీ వెనక టైర్లు ఎక్కి ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందారు. ఘటనా స్థలిని దాచేపల్లి ఎస్ఐ నాగరాజు పరిశీలించి కేసు నమోదు చేశారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గురుజాల ప్రభుత్వాస్పత్రికి తరలించారు. లారీని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌ను అదుపులోకి తీసుకున్నారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పెదనందిపాడులో జవహర్ రాణిని సత్కరిస్తున్న ఐద్వా జిల్లా అధ్యక్షులు పద్మ తదితరులు

నరసరావుపేటలో శ్రామిక మహిళ సమన్వయ కమిటీ పల్నాడు జిల్లా కన్వీనర్ డి.శివకుమారిని సత్కరిస్తున్న యుటిఎఫ్ ఉపాధ్యాయినులు, జిల్లా ప్రధాన కార్యదర్శి విజయసారధి

వార్తలు లోపలి పేజీల్లో

నాదెండ్ల బ్రహ్మయ్య దారుణ హత్య

ప్రజాశక్తి-గుంటూరుజిల్లా ప్రతినిధి

సిపిఐఎంఎల్ న్యూ డెమక్రసీ మాజీ జిల్లా కార్యదర్శి నాదెండ్ల బ్రహ్మయ్య(60) హత్యకు గురయిన ఘటన శుక్రవారం వెలుగుచూసింది. మంగళగిరిలో నివాసం ఉంటున్న బ్రహ్మయ్యను గుర్తుతెలియని వ్యక్తులు హత్య చేసి గుంటూరు రూరల్ మండలం జొన్నగడ్డ వద్దగల నీటి కుంటలో పడేశారు. మృతదేహాన్ని శుక్రవారం ఉదయం స్థానికులు గుర్తించి నల్లపాడు పోలీసులకు సమాచారం అందించారు.నల్లపాడు పోలీసులు రంగంలోకి దిగి మృతదేహాన్ని వెలికి తీశారు. మృతుడు బ్రహ్మయ్య దేహంగా గుర్తించారు. పార్టీలో వచ్చిన విభేదాలతోఆయన కొంత కాలంగా పార్టీకి దూరంగా ఉంటున్నారు. ఆయన ఒంటిపై గాయాలు ఉండటంతో హత్య చేసి కుంటలో పడేసినట్టుగా భావిస్తున్నారు. మృత దేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆయన మృతదేహానికి శనివారం అంత్య క్రియలు జరుగుతాయని కుటుంబ సభ్యులు తెలిపారు. ఆయన గతంలో సిపిఐఎంఎల్ న్యూ డెమక్రసీ మాజీ జిల్లా కార్యదర్శిగా పనిచేశారు. అంతకు ముందు రైతు కూలీ సంఘం .జిల్లా అధ్యక్షులుగాపనిచేశారు. బ్రహ్మయ్య మృతి రైతాంగ పోరాటాలకు తీరని లోటని రైతు సంఘం జిల్లా కార్య దర్శి కంచుమాటి అజయ్‌కుమార్ పేర్కొన్నారు. బ్రహ్మయ్య మృతికి సంతాపం తెలిపారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలియచేశారు.పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు. త

ఆటో బోల్తా : ఒకరి పరిస్థితి విషమం

ప్రజాశక్తి-చేబ్రోలు

చేబ్రోలు నుండి వడ్లమూడ రహదారిలో శుక్ర వారం ఓ ఆటో బోల్తా పడింది. మద్యం మత్తులో ఆటో డ్రైవర్ ర్యాష్ డ్రైవింగ్ చేయడంతో ఈ ఘటన చోటు చేసుకుందని అక్కడ చూసిన జనాలు తెలిపారు. ఆటోలో ముగ్గురు ప్రయాణికులు ఉన్నారు. ముగ్గురిలో ఒకరికి గాయాలు కాగా, మరొకరి పరిస్థితి విషమంగా ఉండడంతో ఆసుపత్రికి తరలించారు.

హోసన్నా మందిరం ప్రార్ధనల్లో టిడిపినాయకులు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గోరంట్లలో హోసన్నా మందిరంలో జరుగుతున్న గుడా రాల పండగలో పలువురు టిడిపి నాయకలు పాల్గొన్నారు. మాజీ మంత్రులు నక్కా ఆనంద్‌బాబు, ఆలపాటి రాజేంద్ర ప్రసాద్, టిడిపి గుంటూరు లోక్‌సభ అభ్యర్థి పెమ్మసాని చంద్ర శేఖర్, టిడిపి పత్తిపాడు అభ్యర్ధి బి.రామాంజనేయులు, క్రిస్టి యన్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మద్దిరాల మ్యానీ తదితరులు ప్రార్థనల్లో పాల్గొన్నారు.

వక్ఫ్‌భూములపై వైసిపి హామీ ఉల్లంఘన

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

వక్ఫ్ భూములను డిజిటల్ రీసర్వే చేయించి ముస్లిం సమాజంకు ప్రయోజనకరంగా ఉండేలా చేస్తామని 2019లో వైసిపి తన ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీని నెరవేర్చ లేదని ముస్లిం యునైటెడ్ ఫ్రంట్ అధ్యక్షులు మహమ్మద్ కలీమ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ హామీని అను సరించి తాము గుంటూరు నగరంలోని మాయాబజార్ వ్యాపారస్తులకు రెడ్డిపాలెంలోని, వక్ఫ్ భూములను అద్దె ప్రాతిపదికన ప్రతిపాదన ఇంత వరకు ఆమోదం పొంద లేదన్నారు.

శైవక్షేత్రాల కిటకిట

(మొదటి పేజీ తరువాయి)

శ్యాం ప్రసాద్, ఎస్‌పి వై.రవిశంకర్‌రెడ్డి నర్సరావుపేట ఆలయం వద్ద ఉండి ఉదయం నుంచి సాయంత్రం వరకు మకాం వేసి ఏర్పాట్లను పర్యవేక్షించారు. అమరావతి, ధైద, సత్రశాల, గోవాడ, పెదకాకాని, క్వారీ తదితర శైవక్షేత్రాల వద్ద పోలీసులు బందోబస్తు ఏర్పాట్లు చేశారు.

కోటప్పకొండకు జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ కుటుంబ సమేతంగా ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేశారు. క్యూలైన్ల వద్ద రద్దీని నియంత్రించడానికి ఆలయాల వద్ద లఘుదర్శనం ఏర్పాటు చేశారు. కోటప్పకొండలో కోటయ్య చేదుకోవయ్య, ఆదుకో కోటయ్య ఆదుకోవయ్యా అంటూ ప్రజలకు క్యూలైన్లలో కొండపైకి వెళ్లడం కన్పించింది. వివిధ ప్రాంతాల నుంచి కోటప్పకొండకు భారీగా యాత్రికులు రావడం వల్ల సాయంత్రం 4 గంటల నుంచి రాత్రిపొద్దుపోయే వరకు రద్దీ కొనసాగింది. గుంటూరు- నర్సరావుపేట, చిలకలూరిపేట-నర్సరావుపేట- వినుకొండ తదితర మార్గాల్లో రద్దీ ఎక్కువగా ఉండటం వల్ల వాహనాల రాకపోకలకు అంతరాయం కల్గింది. కొండపై నుంచి కిందకిదిగే వరకు ఎక్కడ చూసినా సందర్శకుల కోలా హలం కనిపించింది, కొండపైన త్రికోటేశ్వర స్వామిని దర్శించుకునేందుకు ప్రజలు ప్రత్యేక వాహనాలపై ఎద్దుల బండ్లపై, కాలినడకన వచ్చారు. గుంటూరులోని పలు శివాలాయాల వద్ద మంత్రి విడదల రజనీ అన్నదానం, ప్రసాదం పంపిణీ చేశారు. పెదకాకాని ఆలయాన్ని ఎమ్మెల్యే కిలారి రోశయ్య దర్శించుకున్నారు. గోవాడలో మంత్రి మేరుగ నాగార్జున, మాజీమంత్రి నక్కా ఆనంద్‌బాబు తదితరులు సందర్శించారు.

మహిళలకు సత్కారం చేస్తున్న అవగాహన సభ్యులు

కొత్తశకం దిశగా కసరత్తు జరగాలి

ప్రజాశక్తి-గుంటూరు

మహిళలకు ఆశించిన రక్షణ, మద్దతు ఇంకా అందని ద్రాక్షగానే ఉందని, వారి త్యాగాలు, కష్టాలకు తగిన గుర్తింపు రావట్లేదని, మహిళలకు కొత్తశకం ప్రారంభించే దిశగా నిజమైన కసరత్తు జరగాల్సిన అవసరం ఉందని పలువురు వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని చైతన్యస్ఫూర్తి సంస్థ అధ్యక్షులు చందు హనుమాయమ్మ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రముఖ సాహితీవేత్త, విశ్రాంత ప్రిన్సిపాల్ డాక్టర్ సిహెచ్.సుశీలమ్మ మాట్లాడుతూ ప్రతి ప్రజా పోరాటంలోనూ మహిళలు ఎన్నో త్యాగాలు చేశారని, అయినా తమకు న్యాయంగా రావాల్సిన హక్కులు, అధికారాలు ఇప్పటికీ సంపూర్ణంగా అందుకోలేకపోతున్నామన్నారు. అన్ని అర్హతలు ఉన్నా పురుషులతో సమానంగా అవకాశాలు ఇవ్వని లింగ వివక్షత ఏదో ఒక రూపంలో కొనసాగుతూనే ఉందన్నారు. రచయిత ఎవికె.శారదా మాట్లాడుతూ సాధారణ మహిళలు సృష్టించిన అసామాన్య చరిత్ర మహిళాదినోత్సవానికి నాంది పలికిందన్నారు. అనంతరం ఐదుగురు మహిళా ప్రముఖులు హేమమాలిని, మునిపల్లె రమణ, గోటేటి లలిత శేఖర్, వెంకాయమ్మ, కె.పద్మావతిలను ఈ సందర్భంగా సత్కరించారు. కార్యక్రమంలో కవి కాశింబి, మిర్చియార్డు డైరెక్టర్ విజయమాదవి, శేషుకుమారి ప్రసంగించారు.

మల్లేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించిన ఎమ్మెల్యే కిలారి,డాక్టర్ పెమ్మసాని

ప్రజాశక్తి-తెనాలి

మహాశివరాత్రి సందర్భంగా పెదకాకాని మల్లేశ్వర స్వామి ఆలయంలో నిర్వహిస్తున్న కల్యాణ బ్రహ్మోత్సవాలు శుక్రవారం మూడవ రోజుకు చేరాయి. శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకొని ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. తెల్లవారుజాము నుంచే ఆలయానికి భక్తులు పోటెత్తారు. పొన్నూరు ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య దంపతులు, దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్ దంపతులు, గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గం టిడిపి అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్ మల్లేశ్వర స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు వేదమంత్రోచ్ఛారణల మధ్య నిర్వహించిన పూజా కార్యక్రమాలలో, అన్నప్రసాద వితరణ కార్యక్రమాలలో వారు పాల్గొన్నారు. ఆలయ ఉప కమిషనర్ దాసర శ్రీరామ వరప్రసాదరావు, ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు, సభ్యులు పూజా కార్యక్రమాలను పర్యవేక్షించారు. భక్తులకు ప్రత్యేకంగా క్యూలైన్లు ఏర్పాట్లు చేసి స్వామివారి దర్శనానికి ఎలాంటి ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకున్నారు.

మార్కెట్ ధర ప్రకారమే పరిహారమివ్వాలి

(మొదటి పేజీ తరువాయి)

అమ్ముకుందామని కోల్డ్ స్టోరేజీలో రైతులు దాచుకున్నారని, ఆ పంటంతా మంటలపాలై రైతులు రోడ్డున పడ్డారని ఆవేదన వెలిబుచ్చారు. బాధితులకు న్యాయం విషయంలో ప్రభుత్వం కాలయాపన చేస్తే ఎన్నికల్లో మూల్యం చెల్లించుకోవాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రభుత్వం తలుచుకుంటే ప్రమాదంపై పదిరోజుల్లో విచారణ పూర్తి చేసి రైతులకు పరిహారం ఇవ్వొచ్చని, అయితే రాజకీయ నిర్ణయం తీసుకోకే ఈ జాప్యమని విమర్శించారు. ప్రస్తుతం పసుపు క్వింటాళ్ ధర రూ.14 వేలుందని, దాని ప్రకారమే కోల్డ్ స్టోరేజ్ యజమాని చెల్లించాలని కోరారు. ప్రమాదంపై సమగ్ర విచారణ చేపట్టి బాధ్యులను శిక్షించాలని, కోల్డ్ స్టోరేజీ యజమానిపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పసుపు రైతు రాష్ట్ర కన్వీనర్ జొన్న శివశంకర్, బాధిత పసుపు రైతు సంఘ కన్వీనర్ వి.వెంకటరామయ్య మాట్లాడుతూ అధికారులు స్పందించకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో నాయకులు ఎం.శివసాంబిరెడ్డి, జె.బాలరాజు, ఎ.శ్రీనివాసరావు, సిహెచ్.పోతురాజు వై.బ్రహ్మేశ్వరరావు, రైతులు పానకాలరెడ్డి, బి.జానారెడ్డి, ఆర్.సుబ్బారెడ్డి, బి.శ్రీనివాసరెడ్డి, ఎం.వెంకటరెడ్డి, నాగేశ్వరరెడ్డి పాల్గొన్నారు.

టిడిపిలో నేతల్లో దిగులు, గుబులు

(మొదటి పేజీ తరువాయి)

ప్రజల్లో వెళ్లానుకుని పోయింది. మూడు రాజధానుల నినాదం వల్ల ఉమ్మడి జిల్లాలో వైసిపికి తీవ్ర వ్యతిరేకత ఏర్పడింది. దీనిని తమకు అనుకూలంగా మార్చుకోవడంలో టిడిపి కొంత కసరత్తు చేసింది. రాజధాని రైతుల చేత దాదాపు 1600 రోజులుగా రైతుల ఉద్యమంలో టిడిపి కీలక భూమిక పోషించినా బిజెపితో పొత్తు ప్రభావం వల్ల ఎంతో కొంత ఇబ్బంది ఉంటుందనే భావన రాజధాని రైతుల్లోనూ ఉంది. రాజధాని నిర్మాణానికి బిజెపి ఏమాత్రం సహకరించలేదనే అసంతృప్తి రైతుల్లో ఉంది. ప్రపంచ స్థాయి రాజధానిని నిర్మిస్తామని 2015 అక్టోబరు 22న ఉద్దండ్రాయునిపాలెంలో శంకుస్థాపన సందర్భంగా ప్రధాని మోడీ ఇచ్చిన హామీ నెరవేర్చలేదని ఇప్పటికే ఎన్నో విమర్శలు వచ్చాయి. అమరావతి రాజధానికి కేవలం రూ.1500 కోట్లు ఇచ్చి చేతులు దులుపుకున్నారనే విమర్శలకు బిజెపి నాయకులు తగిన జవాబు చెప్పలేకపోయారు. ఈ పరిస్థితుల్లో బిజెపితో టిడిపి, జనసేన పొత్తు వల్ల ఆశించిన ప్రయోజనాలు నెరవేరవని టిడిపి నాయకుల్లో అయోమయం నెలకొంది.

మేదరమెట్ల 'సిద్ధం' పోస్టర్ విడుదల

ప్రజాశక్తి - చిలకలూరిపేటల

ఈ నెల10వ తేదీన అద్దంకి నియోజకవర్గం మేదరమెట్లలో జరగన నున్న సిద్ధం సభకు చిలకలూరిపేట నుంచి భారీగా జనము హా జరయ్యా సభను విజయవంతం చెయ్యాల ని సమన్వయకర్త మల్లెల రాజేస్ నాయుడు శుక్రవారం నాడు విలేఖరుల సమావేశంలో అన్నారు.స్థానిక బ్యాంకు కాలనీలో గల తన కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ ఈ సభకు పేట నుంచి 30 నుంచి 35 వేల మం ది వచ్చేలా చూస్తున్నా మన్నారు. ఈ సంద ర్భంగా ఈ సభకు సంబంధించిన సిద్ధం పోస్ట ర్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వైయస్సార్‌సీపీ రీజనల్ కో

ఆర్డినేటర్,రాజ్యసభ సభ్యులు ఆళ్ల అయోధ్యా రామిరెడ్డి, ఎమ్మెల్సీ మర్రి రాజశేఖర్, నియోజకవర్గ పార్టీ పరిశీలకులు చిట్టా విజయభాస్కరరెడ్డి,అద్దంకి ని యోజకవర్గ సమన్వయకర్త హనిమిరెడ్డి, జేసీఎస్ రాష్ట్ర కన్వీనర్కందుల రవీంద్రారెడ్డి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్

జిజిహెచ్‌లో మహిళా దినోత్సవ వేడుకలు

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

ప్రభుత్వ ఆసుపత్రి శుశ్రుత హాలు లో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన సమావేశం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న సూపరింటెండెంట్ డాక్టర్ కిరణ్ కుమార్ మాట్లాడుతూ సమాజం లో సగభాగమైన మహిళలు అన్ని రంగాలలో అభివద్ధి చెందుతున్నారని అన్నారు. నేటి సమాజం లో మహిళలు వంట గదికి పరిమితం కాకుండా అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అయన గుర్తు చేసారు. మహిళలు అన్నింటా సమానమని చాటి చెప్పేలా విధులను నిర్వర్తిస్తున్నారని అయన చెప్పారు. ఆసుపత్రి లో రోగులకు సేవలు అందించడం లో ఎంతో కృషి చేస్తున్నారని అన్నారు. వైద్యులతో పాటు నర్సింగ్ సిబ్బంది రోగుల ప్రాణాలను కాపాడే విషయంలో శ్రద్ద తీసు కుంటున్నారని చెప్పారు. విధుల్లో ఉన్న సమయం లో ప్రతిఒక్కరు కోపతాపాలు లేకుండా పేమగా వ్యవహరించాలని అయన సూచించారు. నర్సింగ్ ద్వారా మంచి వైద్యం అందించాల్సిన అవసరం ఉందన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిలో అనేకమందికి పదోన్నతులు రాక ఇబ్బందులు పడిన వారెందరో ఉన్నారని ఆయన గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో 17 మెడికల్ కళా శాలలు అందుబాటులో కి వస్తున్నాయని అందులో అనేకమందికి మహిళలలకు ఉద్యోగావకాశాలు రానున్నట్లు చెప్పారు. మహిళా దినోత్సవం సందర్భంగా త్వరలో ఉద్యోగ విరమణ చేయనున్న స్టాఫ్ నర్సులను , ఇటీవల పదోన్నతి పై ఆసుపత్రికి వచ్చిన కొత్త వారికి శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో డిప్యూటీ సూప రింటెండెంట్ డాక్టర్ శ్రీనివాస ప్రసాద్, నర్సింగ్ సూపరింటెండెంట్లు ఆషా సజని, గంగమ్మ, సమీన బేగం , సి హెచ్ కిరణ్మయి, పి పద్మ , సి హెచ్ కమల కుమారి, , గ్లేడిస్ వయోల, ఇందిరా దేవి , అడ్మినిస్ట్రేటర్ ప్రవీణ్ కుమార్ పాల్గొన్నారు. నాట్కో లో వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన మహిళా ఉద్యోగులకు డాక్టర్ కిరణ్ కుమార్ ప్రశంస పత్రాలను అందచేశారు. కార్యక్రమం లో క్యాన్సర్ వైద్యులు శివరామకృష్ణ పాల్గొన్నారు.

కోటప్పకొండ దిగువన ఛాయాచిత్ర ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

జిల్లాలో ప్రముఖ శివ క్షేత్రమైన కోటప్పకొండ తిరునాళ్ళలో దిగవనున్న ప్రభుత్వ శాఖలకు సం బంధించి పలు స్టాళ్లను శుక్రవారం జిల్లా కలెక్టర్ శివ శంకర్ లోతేటి, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ లు ప్రారంభించారు. కోటప్పకొండ తిరునాళ్ళ ప్రాంగణంలో సందర్శించే వారు తెలుసుకునేలా కోటప్పకొండ తిరునాళ్ల సమాచారం, ఫోటోలు, డి.ఆర్.డి.ఏ కు సం బంధించిన చిత్రాలను, తయారు చేసిన వస్తువులను ప్రదర్శనగా ఉంచారు. పల్నాడు ప్రాంతంలో పంటలు పండించడం, వాటి వస్తువులను ఉత్పత్తి చేయడం వంటివి ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో డిఆర్డిఏ పిడి బాలు నాయక్ పాల్గొన్నారు.

ఛాయాచిత్ర ప్రదర్శన ప్రారంభించిన కలెక్టర్ , జెసి

ఎమ్మెల్యే ఆర్‌కె రూ.2లక్షలు వితరణ

ప్రజాశక్తి-తాడేపల్లి రూరల్

ఎంటిఎంసి పరిధిలోని వడ్డేశ్వరం ఈద్గా మసీదు ప్రహరీ గోడ నిర్మాణానికి, మంగళగిరి నియోజకవర్గ శాసన సభ్యులు ఆళ్ల రామకృష్ణారెడ్డి సొంత నిధులతో రెండు లక్షల రూపాయల ఆర్థిక సహాయాన్ని, గ్రామ వై యస్ ఆర్ సీపీ నాయకుల ద్వారా శుక్రవారం ముస్లిం పెద్దలకు అంద జేశారు.దీంతో ముస్లిం పెద్దలు ఎమ్మెల్యే ఆర్కే కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా శివ నాగేశ్వరరావు, వైసిపి తాడేపల్లి మండల నాయకులు మున్నంగి వివేకానంద రెడ్డి, గ్రామ నాయకులు కత్తిక రాఘవరావు, గొడవర్తి శ్రీనివాసరావు, కుంచనపల్లి వైఎస్ఆర్సిపి అధ్యక్షులు మిరియాల రాంబాబు పాల్గొన్నారు.

పలు గ్రామాల్లో పర్యటించిన భాష్యం ప్రవీణ్

ప్రజాశక్తి-బెల్లంకొండ

రాష్ట్రంలోనే కాకుండా దేశంలో కూడా డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, ఎన్టీ ఆర్‌లు ఆదర్శంగా ఉంటా రని, వారి జీవితాలు ప్రజలకే అంకితం చేసిన మహాను భావులు అని తెలుగుదేశం పార్టీ పెదకూరపాడు నియోజకవర్గ నాయకులు భాష్యం ప్రవీణ్ అన్నారు. శుక్రవారం మన్నెసుల్తాన్‌పాలెంలోని శివాలయాన్ని సందర్శించారు. వివిధ గ్రామాల్లోని ప్రజలను కలుసుకొని మాట్లాడారు. అనం తరం మాచాయపాలెంలోని దళిత వాడలోని ఎన్టీఆర్,అంబేద్కర్ విగ్రహాలకు నివాళులర్పించారు. గ్రామంలో నాయకులను కలిశారు. రాష్ట్ర మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి పి ఎస్‌కె మస్తాన్ షరీఫ్, వెంకట్రామిరెడ్డి, వర్ల వెంకటేశ్వర్లు, గుడిసె కొండయ్య రసూల్ నాగమణి బాయి, లక్ష్మీనారాయణ పాల్గొన్నారు.

మహిళ ఆత్మహత్య

ప్రజాశక్తి-నూజెండ్ల

మండలంలోని మతరాసుపాలెం పంచాయతి లోని రమ నాలవారి పాలెంకు చెందిన కొత్తపల్లి అపర్ణ కోమలి (20)గురువారం సాయంత్రం ఐదు గంటలకు ఇంట్లో చీరతో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడింది. భార్యాభర్తల మధ్య మనస్పర్ధల వల్లే ఆమె ఆత్మహత్య చేసుకున్నట్లు తెలుస్తోంది. అపర్ణ ఆత్మహత్య విషయం తెలుసుకున్న స్థానికులు పోలీసులకు సమాచారం అందించారు. ఎస్సై లక్ష్మీనారాయణరెడ్డి ఘటన స్థలానికి వెళ్లి కేసు నమోదు చేశారు. అపర్ణకు ఐదు నెలల బాబు ఉన్నాడు.

Suit summons
IN THE COURT OF THE HON'BLE III ADDL.JUNIOR CIVIL JUDGE::GUNTUR
O.S No: 1178 / 2021

Between:
STATE BANK OF INDIA, Treasury Branch,2/14 Brodipet ,Guntur Rep.by its Chief Manager ....Plaintiff
And
Maddi Sarala ....Defendant
To,
Maddi Sarala, W/o.A.Narayana, R/o.H.No.21-12-71, 2 nd lane, Kobbari thota, Madhura Nagar, Vijayawada - 520111, Vijayawada JCJC

పై నెంబరు దావాను వాది ఐన బ్యాంకు వారు తమ లోను బాకీ వసూలు నిమిత్తము దాఖలు చేసియున్నారు.అందుపై మీకు అనేక పర్యాయములు సమన్లు(కోర్టు నోటీసులు) పంపినను బుద్ధిపూర్వకంగా తీసుకోనక కాలయాపన చేయుచున్నందున శ్రీ కోర్టు వారు ఈ పేపరు ప్రకటన ద్వారా మీకు తెలియ జేయమని పై దావాను ది:25-03-2024కి వాయిదా వేసినారు.కావున వాయిదా రోజున ఉ. గం.10-30 ని.లకు పై కోర్టు వారి ఎదుట మీరు స్వయంగా గానీ లేక మీ వకీలు గారి ద్వారా గానీ హాజరై మీకు గల ఆక్షేపణలను తెలుపుకోగలరు. లేనిచో కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించెదురు.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది:25-03-2025

దేశిరాజు వెంకట సాయి నాథ్,
వాది తరపు అడ్వకేట్, గుంటూరు,
సెల్: 9440181424

Notice
IN THE COURT OF THE PRL . JUNIOR CIVIL JUDGE:: SATTENAPALLI
I.A.No.781/2021 in O.S.No.535/2019

Between:
Bommu Naga Jyothi, W/o.Venkata Rami Reddy, R/o.Door No.2-89, Atmakur (Vil), Mangalagiri (Md) Guntur Dist.
.... Petitioner/Plaintiff
And
Lella Krishna Reddy and Others
.... Respondents/Defendants
To,
R-2/D-2: Lella Vishnu Vardhani (Proposed 2nd Respondent/ Defendant), D/o.Gopi Reddy, R/o.Jangamaguntla Palem (Vil), Medikonduru (Md), Guntur Dist.

పై తెలిపిన పిటీషనరు/ వాది ఐ.ఎ.నెం.781/2021 ఇన్ ఓ.యస్.నెం.535/2019 లోమిమ్ములను అనగా 2వ రెస్పాండెంట్‌ను 2వ ప్రతివాదిగా మెయిన్ దావాలో చేర్పించవలసినదిగా U/o.1 Rule 10(4) and U/o. VI Rule 17 Sec 151 CPC పిటీషను దాఖలు చేసియుండి మీకు శ్రీ కోర్టు మరియు రిజిస్టరు పోస్టు ద్వారా పలుమార్లు నోటీసులు పంపినను తీసుకో నందున శ్రీ కోర్టు వారు ఈ పేపర్ ప్రకటన ద్వారా నోటీసు నిమిత్తము ది:02-04-2024కి వాయిదా వేసియున్నారు. కావున సదరు వాయిదా రోజు ఉ. గం.10-30 ని.లకు పైకోర్టు వారు ఎదుట మీరు స్వయంగా గాని మీ తరపు న్యాయవాది ద్వారా గాని హాజరై మీకు గల ఆక్షేపణలు తెలుపుకొనవలెను. లేని యెడల శ్రీ కోర్టువారిచే మీ పరోక్షంగా విచారించి తీర్మానించబడునని ఇందుమూలంగా తెలియపరచడ మైనది.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేది.02-04-2024

అట్లూరి శివరామకృష్ణారెడ్డి,
బి.లక్ష్మీ కోటేశ్వరరావు,
అట్లూరి కీర్తిరెడ్డి,
పిటీషనర్/ వాది తరఫున అడ్వకేట్స్,
గుంటూరు, సెల్:95530 51515

సందర్శకులతో కిటకిట

ప్రజాశక్తి-తెనాలి

మహాశివరాత్రి సందర్భంగా శుక్రవార పెదకాకాని శివాలయానికి సందర్శకులు పోటెత్తారు. వివిధ ప్రాంతాల నుంచి వచ్చిన వారు దర్శనం కోసం పెద్ద ఎత్తున క్యూకట్టారు. ఆయన పున:నిర్మాణ దాతలు కొల్లిపర కొల్లిపర వంశీకులు అమ్మవారికి పట్టువస్త్రాలను బహూ కరించారు. ప్రముఖ కళ్యాణ వ్యాఖ్యాత పుల్లాభట్ల వెంకటేశ్వర్లు కల్యాణ వ్యాఖ్యానం చేసినట్లు ఆలయ ఉపకమిషనర్ దాసర శ్రీరామవరప్రసాద్, ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ అమ్మిశెట్టి శివశంకరరావు వెల్లడించారు. సందర్శకులు ఇబ్బంది పడకుండా పూర్తి స్థాయి సౌకర్యాలను కల్పించారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేకంగా వైద్యశిబిరం ఏర్పాటు చేశారు. దాతల సహకారంలో భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. పొన్నూరు శాసన సభ్యులు కిలారి వెంకటరోశయ్య దంపతులు సందర్శించారు. వారిని ఆలయ మర్యాదలతో స్వాగతించారు. సందర్శించిన ప్రముఖుల్లో మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్, మాజీ మేయర్ కన్నా నాగరాజు, టిడిపి గుంటూరు పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి డాక్టర్ పెమ్మసాని చంద్రశేఖర్, అంబటి మురళీకృష్ణ, దేవాదాయ శాఖ ట్రిబ్యునల్ చైర్మన్ కెవిఎల్ హరనాథ్ ఉన్నారు. కార్యక్రమంలో పాలక మండలి సభ్యులు జి.సుబ్బాయమ్మ, కె.శివరత్నాలు, టి.రవీంద్ర, కె.నాగేశ్వరమ్మ, జి.మల్లేశ్వరరావు, జి.వెంకటరావు, సిహెచ్ అరుణ, పి.వెంకటేశ్వం రావు, ఎం.జ్యోతి, కె.పార్వతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

ప్రసాదాలు పంపిణీ

ప్రజాశక్తి - మంగళగిరి

మంగళగిరి శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లేశ్వరస్వామి వారి దేవస్థానంలో శుక్రవారం రాత్రి స్థానిక భగీరథ ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రసాదాలు పంపిణీ చేశారు. చక్కెర పొంగలి, పులిహోర, దద్దోజనం ప్రసాదాలు పంపిణీ చేశారు. ట్రస్ట్ చైర్మన్ పందేటి సాంబశివరావు ప్రసాదాలు పంపిణీ ప్రారంభించారు. అనంతరం సాంబశివరావు మాట్లాడుతూ గత 25 సంవత్సరాలు నుంచి మహాశివరాత్రి రోజున ప్రసాదాలు పంపిణీ చేస్తున్నట్లు చెప్పారు. ఉదయం ఆలయం ఆవరణలో మూడువేల మందికి అన్నప్రసాద వినియోగం జరిగిందన్నారు. భవిష్యత్తులో తమ ట్రస్ట్ ఆధ్వర్యంలో మరిన్ని ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ట్రస్టు ప్రతినిధులు జుట్రు ఏడుకొండలు, కటారి విష్ణుమూర్తి, కర్నాటి శివ సత్యనారాయణ, పందేటి శ్రీనివాసరావు, కాగ్గా శ్రీను, సిహెచ్ వెంకట రంగారావు, మాజీ ట్రస్ట్ బోర్డు సభ్యులు అన్నపరెడ్డి రామకష్ణారెడ్డి, కదం రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నందివెలుగు గ్రామపంచాయితీ
టెండరు నోటీసు

ఆర్‌ఓసి నెం.4/2024 **తేది:- 07-03-2024**

గుంటూరు జిల్లా, తెనాలి మండలం. నందివెలుగు గ్రామపంచాయితీ కార్యాలయం నందివెలుగులో ఈ క్రింద తెలుపబడిన పనులను ది:- 01-04-2024 నుండి 31-03-2025 వరకు చేయుటకు సీల్డు టెండర్లు పిలువబడుచున్నవి. సదరు టెండర్లు ది:- 21-03-2024 మధ్యాహ్నం గం.2:00 ల వరకు ఈ క్రింది సంతకందారునిచే గాని వారి అనుమతి పొందిన వారిచే గాని స్వీకరించబడును. స్వీకరించబడిన టెండర్లు అదే రోజు సాయంత్రం గం:3:00 లకు హాజరైన టెండరు దారుల సమక్షంలో తెరువబడును. సకాలంలో రాని టెండర్లు ధరావత్తు లేని టెండర్లు స్వీకరించబడవు. ఇతర వివరములు ఈ కార్యాలయం పని వేళలయందు అడిగి తెలుసుకొనవచ్చును.

వ.నెం.	2024-25 సంవత్సరమునకు చేయవలసిన పనులు	ధరావత్తు
1.	2024-25 సంవత్సరమునకు ఈ గ్రామ పంచాయితీకి అవసరమైన PH సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	200-00
2.	2024-25 సంవత్సరమునకు ఈ గ్రామపంచాయితీకి అవసరమైన చేతి పంపు సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ)	200-00
3.	2024-25 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమైన స్టేషనరీ సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ).	100-00
4.	2024-25 సంవత్సరమునకు గ్రామ పంచాయితీకి అవసరమైన ఎలక్ట్రికల్ సామానులు సప్లయి చేయుట (నాణ్యమైన క్వాలిటీ).	100-00
5.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు స్వీపర్లుగా పనిచేయుట మొత్తం పోస్టులు - 8	50-00
6.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు ట్రాక్టరు డ్రైవరు గా పనిచేయుట.	50-00
7.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు చేతి పంపు మెకానిక్ గా పనిచేయుట.	50-00
8.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు ఎలక్ట్రీషియన్ గా పనిచేయుట.	50-00
9.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు స్విచ్ బోర్డు ఆపరేటర్ గా పనిచేయుట.	50-00
10.	టెండరు పద్ధతిపై ఈ గ్రామపంచాయితీలో ది:01-04-2024 నుండి 31-03-2025 వరకు డేటా ఎంట్రీ ఆపరేటర్ గా పనిచేయుట.	50-00

సం॥ శ్రీ.జి.యస్.సి.బోసు,
పంచాయితీ కార్యదర్శి, నందివెలుగు.

కొంకేరు వాగుపై వంతెన ప్రారంభం

ప్రజాశక్తి - వినుకొండ

ప్రజల సంక్షేమమే లక్ష్యంగా వైసిపి ప్రభుత్వం పని చేస్తోందని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు అన్నారు. మండలంలోని ఏనుగుపాలెంలో నిర్మించిన కొంకేరు వాగుపై వంతెనను ఆయన శుక్రవారం ప్రారంభించారు. అనంతరం పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నవరత్నాల్లో భాగంగా పేదలందరికీ ఇళ్ల పట్టాలను అందజేశారు. కాలనీలో లేఅవుట్ ప్రారంభించారు. జగనన్న కాలనీలో సయ్యద్ ముని నిర్మించిన ఇంటిని ఎమ్మెల్యే ప్రారంభించారు.

యువతతో రేపు ఐఆర్ఎస్ అధికారి ముఖాముఖి

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేటలోని పట్టణంలోని పల్నాడు రోడ్డు శాఖా గ్రంథాలయం ప్రాంగణంలో ఐఆర్ఎస్ అధికారి, కస్టమ్స్, జీఎస్టీ కమిషనర్ ఈదర రవికిరణ్ పల్నాడు యువతతో ముఖాముఖి కార్యక్రమం ఆదివారం ఉంటుందని శ్రీనాథ సాహితీ పరిషత్ కార్యదర్శి రామిరెడ్డి శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇంగ్లీష్‌పై పట్టు ఎలా సాధించాలి? 21వ శతాబ్దంలో విద్యార్థులు దృష్టి సారించాల్సిన నైపుణ్యాలు ఏవి? సివిల్స్ లాంటి పోటీ పరీక్షలకు ఎలా సన్నద్ధం అవ్వాలి? తదితర అంశాలపై విద్యార్థులు, యువత, తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తారని పేర్కొన్నారు. రవికిరణ్ ప్రస్తుతం విశాఖపట్నంలోని కస్టమ్స్, జీఎస్టీ మరియు నార్కోటిక్స్ జాతీయ అకాడమీ అదనపు డైరెక్టర్ జనరల్‌గా విధులు నిర్వహిస్తున్నారని, ఆయనకు విద్య, టెక్నాలజీ, సంగీతం, యోగా, మీడియా తదితర బహుముఖ రంగాల్లో ప్రవేశం ఉందని, ఈ అవకాశాన్ని విద్యార్థులు, టీచర్లు, తల్లిదండ్రులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

తండాలకు శివశక్తి ఫౌండేషన్ నీరు

ప్రజాశక్తి - వినుకొండ

బొల్లాపల్లి మండలం గంగుపల్లి, మన్నేపల్లి తండాల్లో తాగునీరు లేక గిరిజనులు ఇబ్బంది పడుతున్న నేపథ్యంలో శివశక్తి లీల అండ్ అంజన్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నీటి ట్యాంకర్లను ఏర్పాటు చేశారు. వీటిని టిడిపి పల్నాడు జిల్లా అధ్యక్షులు జీవీ ఆంజనేయులు, మాజీ ఎమ్మెల్యే మక్కెన మల్లికార్జునరావు శుక్రవారం ప్రారంభించారు. జీవి ఆంజనేయులు మాట్లాడుతూ బొల్లాపల్లి మండలంలో భూగర్భ జలాలు అడుగంటి గ్రామాల ప్రజలు తాగునీటికీ ఎవరు ఇబ్బందులు పడుతున్నారని, 1200 అడుగుల్లో కూడా భూగర్భ జలాలు లేకపోవడంతో దూర ప్రాంతాలకు వెళ్లి తాగునీరు తెచ్చుకునే దుస్థితి ఏర్పడిందని అన్నారు. ప్రజలకు సకాలంలో తాగునీరు అందించి దాహార్తిని తీర్చాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని, అందుకు ఎమ్మెల్యే చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. టిడిపి - జనసేన ప్రభుత్వం అధికారంలోకి రాగానే వరికపూడిసెల ప్రాజెక్టు నిర్మాణంతోపాటు, వాటర్ గ్రిడ్జ్ ద్వారా ఇంటింటికీ తాగునీరు అందించి శాశ్వత పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు.

ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

ప్రజాశక్తి - సత్తెనపల్లి టౌన్

మహిళా సాధికారితే తమ ప్రభుత్వం లక్ష్యమని రాష్ట్ర నీటి పారుదల శాఖ మంత్రి అంబటి రాంబాబు అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పట్టణం మహిళలతో కలిసి భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం వైసిపి కార్యాలయంలో వేడుకలు నిర్వహించగా ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి రాంబాబు మాట్లాడుతూ మాహిళా సాధికారిత అనే పదం కేవలం మాటలకే పరిమితం చెయ్యక ఆచరణలో ముందుకు పోతున్నామన్నారు. అందులో భాగంగా మహిళలు ఆర్థికంగా అభ్యున్నతి సాధించాలనే ఉద్దేశంతో అనేక సంక్షేమ పథకాలు అందిస్తున్నామని చెప్పారు. స్థానిక సంస్థల ద్వారా మహిళలకు 50 శాతం రిజర్వేషన్ అందించిన ఘనత తమ ప్రభుత్వానిదేనన్నారు. అనంతరం పలువురు మహిళలను సత్కారించారు. కార్యక్రమంలో వైసిపి మహిళా విభాగం పల్నాడు జిల్లా అధ్యక్షులు డాక్టర్ గీతాహసంతి, ముప్పాళ్ల జెడ్‌పిటిసి ఎస్.నాగేశ్వరమ్మ, సునీతారెడ్డి, శశికళ, డాక్టర్ షకీలా శ్రీధర్, బార్ కౌన్సిల్ సభ్యులు మాధవిరెడ్డి, వృందా కళాశాల డైరెక్టర్ అనుషా, సిడిపిఒ శ్రీలత పాల్గొన్నారు.

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక మున్సిపల్ కౌన్సిల్ హాలులో మెప్మా అధికారులు, ఆర్‌పిలు మహిళా దినోత్సవం నిర్వహించారు. మెప్మా సిఎంఎం మాలతి మాట్లాడుతూ మండల పరిధిలోని ప్రతి రిసోర్స్ పర్సన్‌ల సేవలు అమోఘమని వారికి ప్రతినెలా గౌరవవేతనం వచ్చేలా సహకరిస్తామన్నారు. నిరంతరం గ్రూపులు ఏర్పాటు చేసి అవి సరిగా నడిచేలా అవిశ్రాంతంగా కృషి చేస్తున్నారని అభినందించారు. అనంతరం ఆర్‌పిలను సత్కరించారు. ఐ.బి.విరా స్వామి, సిఒలు ఇందిర, ఆదినారాయణ టౌన్ ప్లానింగ్ అధికారి ఎం.సునీత, శ్రీనివాస, రవి, డేటా ఎంట్రీ ఆపరేటర్ ఫారూఖ్ పాల్గొన్నారు.

మహిళలు తమ హక్కులను గుర్తించి మహిళా సమానత్వం, సాధికారత, సామాజిక మార్పుపై అవగాహన పెంచుకోవాలని, వాటి సాధనకు ఉద్యమించాలని మిత్ర సర్వీసెస్ సొసైటీ అధ్యక్షులు కె.నాగేశ్వరరావు అన్నారు. స్థానిక రైతు బజార్ ఎదురుగా ఉన్న మదర్ థెరిస్సా విగ్రహానికి పూలమాలలేసి నివాళులర్పించిన అనంతరం ఎన్ఆర్‌టి సెంటర్‌లోని ప్రశాంతి వృద్ధాశ్రమ నిర్వాహకురాలు షేక్ అమీనా, కౌన్సిలర్ షేక్ సుభాని మిరాబిని సత్కరించారు. మహిళా దినోత్సవం నేపథ్యాన్ని వివరించారు. మిత్ర సర్వీస్ సొసైటీ ఉపాధ్యక్షులు బి.శ్రీనునాయక్, కోశాధికారి జి.బాలసుబ్రమణ్యం, విశ్వ బ్రాహ్మణ సంక్షేమ సంఘం అధ్యక్షులు టి.వెంకటనగేష్, ఎఐవైఎఫ్ పల్నాడు జిల్లా కన్వీనర్ సుభాని పాల్గొన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహిళల అభ్యున్నతికి, సమాజాభివృద్ధికి తోడ్పడే బాలికలకు విద్య నేర్పిస్తున్న ఉపాధ్యాయినులు మహిళా సాధికారత సాధనలో మరింతగా భాగస్వామ్యం కావాలని యుటిఎఫ్ పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి జి.విజయ సారధి అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యుటిఎఫ్ పల్నాడు జిల్లా కార్యాలయంలో ఉపాధ్యాయినులను సత్కరించారు. వీరితో పాటు శ్రామిక మహిళ సమన్వయ కమిటీ జిల్లా కన్వీనర్ డి.శివకుమారిని ఉపాధ్యాయినులు సన్మానించారు. ఈ సందర్భంగా శివకుమారి మాట్లాడుతూ ఆకాశమే హద్దుగా మహిళలు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా రాణిస్తున్నారని, సమాజంలో తమకంటూ ఓ ప్రత్యేకత, హోదాను, గుర్తింపును తెచ్చుకుంటున్నారని అన్నారు. కీలక పదవుల్లోనూ రాణిస్తున్నారని, రాజకీయంగానూ తమ ప్రతిభను నిరూపించుకుంటున్నారని అన్నారు. యుటిఎఫ్ పల్నాడు జిల్లా సహాధ్యక్షులు ఎ.బాగేశ్వరిదేవి మాట్లాడుతూ మహిళలు ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా ఎన్నో రంగాల్లో తమ అద్భుతమైన ప్రతిభను చాటుతున్నా దాడులు మాత్రం ఆగడం లేదన్నారు. మహిళా రక్షణ కోసం ఎన్నో చట్టాలు వచ్చినా పెద్దగా ఫలితం ఉండడం లేదని, చట్టాల అమలులో చిత్తశుద్ధి అవసరమని చెప్పారు. మహిళా హక్కులను గౌరవించాలనే స్పృహ సమాజంలో పెరగాలన్నారు. ఉపాధ్యాయిని షేక్ మల్లికా బేగం మాట్లాడుతూ రాణి రుద్రమాదేవి, వీరనారి ఝాన్సీలక్ష్మీభాయి వంటి మహనీయులు కనబడుతారని, తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో వీరోచిత ఉద్యమాన్ని నడిపించిన మల్లు స్వరాజ్యమూ ఇప్పటి తరానికి ఆదర్శప్రాయమని అన్నారు. అంతరిక్షం వరకు దూసుకుపోయి తన జీవితాన్ని జాతికి అంకితం చేసిన కల్పనాచావ్లా, అంధురాలైనప్పటికీ మహిళల అభ్యున్నతికై పోరాడిన హెలెన్కెల్లర్ కూడా ఒక ధీర వనితేనని చెప్పారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా సహాధ్యక్షులు ఎం.మోహకరావు, కార్యదర్శి టి.వెంకటేశ్వర్లు, ఉషాశౌరిరాణి, జి.రాఘవమ్మ, కార్మెల్‌మేరి, ఎన్.జ్యోతి, కె.శివపార్వతి, మాధవి, గౌరి పాల్గొన్నారు.

కోటప్పకొండ కోలాహలం

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర పండుగ అయిన కోటప్పకొండ తిరునాళ్ల అంగరంగ వైభవంగా జరిగింది. ఉమ్మడి గుంటూరు జిల్లాలోని పలు ప్రాంతాలతోపాటు రెండు తెలుగు రాష్ట్రాల్లోని సందర్శకులు కోటప్పకొండకు పోటెత్తారు. పలు గ్రామాల నుండి విద్యుత్ ప్రభలు, సాధారణ ప్రభలు తరలివచ్చాయి. కొండకింద భాగం విద్యుత్ ప్రభల కాంతులతో నిండిపోయింది. రాష్ట్ర ప్రభుత్వం తరపున నరసరావుపేట ఎమ్మెల్యే డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాసరెడ్డి దంపతులు, వైసిపి నరసరావుపేట పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అనిల్‌కుమార్ యాదవ్ స్వామివారికి పట్టువస్త్రాలను త్రికోటేశ్వరస్వామికి సమర్పించారు. మేళ తాళాల నడుమ పట్టు వస్త్రాలను తీసుకొచ్చారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరంఎమ్మెల్యేను ఆలయ ఈవో శ్రీనివాసరెడ్డి సత్కరించారు. జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్, జాయింట్ కలెక్టర్ శ్యామ్ ప్రసాద్ దంపతులు ఆర్టీసీ బస్సులో కొండపైకి వచ్చారు.

సందర్శకులకు కల్పించిన వసతులు ఏ విధంగా ఉన్నాయోనని పరిశీలించారు. సందర్శకులకు ఆటంకాల్లేకుండా క్యూలైన్‌కు సకాలంలో చేరుకునేలా, ప్రసాదాలు సవ్యంగా పంపిణీ జరిగేలా, ఆర్టీసీ బస్సులు సవ్యంగా నడిచేలా అన్నదానం, తాగునీరు, తదితరాలను పరిశీలించి సిబ్బందికి సూచనలు చేశారు. కొండ దిగువన ప్రభల సందడి, అన్నదానశాలల కోలాహలం, తిను బండారాల షాపులో కోలాహలంగా కనిపించింది. ఆర్టీసీ బస్సులు, కాలినడక మార్గాలు కిక్కిరిశాయి. 20 విద్యుత్ ప్రభలు కళ్ళు నిర్మెట్లు గొలిపేటట్లు వీరజిమ్ముతున్నాయి.

సిపిఎం సీనియర్ సభ్యులు పెదరాజ మృతి

ప్రజాశక్తి - చిలకలూరిపేట

స్థానిక ఈస్ట్ పల్లెకు చెందిన సిపిఎం సభ్యులు సాతులూరి పెదరాజా (77) గురువారం రాత్రి 11.30 గుండెపోటుతో మరణించారు. ఆయనకు భార్య, ముగ్గురు కుమారులు, ఒక కుమార్తె ఉన్నారు. పెదరాజ భౌతికకాయాన్ని సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ్‌కుమార్, ఇతర నాయకులు శుక్రవారం సందర్శించి నివాళులర్పించారు. 1977లో పార్టీలో సభ్యులుగా చేరిన రోజు నుంచి అనేక పోరాటాలు, ఉద్యమాల్లో పెదరాజ చురుగ్గా పాల్గొన్నారని, ఆయన ఆశయాల సాధన కోసం అందరం కృషి చేయాలని విజయ్‌కుమార్ అన్నారు. అనంతరం నిర్వహించిన అంత్యక్రియల్లో సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై.రాధాకృష్ణ, సీనియర్ నాయకులు పోపూరి సుబ్బారావు, ఎన్.కాళిదాసు, పట్టణ కార్యదర్శి పి.వెంకటేశ్వర్లు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కె.రోశయ్య, ప్రముఖ న్యాయదులు మానుకొండ ఉపేంద్ర, ఆర్.వెంకటేశ్వరరావు, నాయకులు సుబ్బారావు, జి.హరిబాబు, ఎస్.లూథర్, ఎస్.బాబు, సాంబిరెడ్డి, బి.కోటానాయక్, టి.ప్రభారరెడ్డి, ఎస్కె ఫైరోజ్, ఎవి.శివయ్య పాల్గొన్నారు.

నివాళులర్పిస్తున్న గుంటూరు విజయ్‌కుమార్ తదితరులు... ఇన్‌సెట్లో పెదరాజా (ఫైల్)

మహిళల్లో ప్రశ్నించేతత్వం పెరగాలి

జిల్లాలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

పలువురు మహిళలకు సన్మానం

మాట్లాడుతున్న వసుంధర, వేదికపైన ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు తదితరులు

ప్రజాశక్తి-గుంటూరు : వ్యక్తిగత అభివృద్ధితో పాటు, సామజిక బాధ్యతలోనూ మహిళలు చురుకైనపాత్ర పోషించాలని సామజిక కార్యకర్త వసుంధర పిలుపునిచ్చారు. స్థానిక బ్రాడీపేటలోని యుటిఎఫ్ జిల్లా కార్యాలయంలో సంఘం జిల్లా సహాధ్యక్షురాలు ఎ.ఎల్.శివపార్వతి అధ్యక్షతన మహిళా దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జరిగిన సభలో ముఖ్య అతిథిగా హాజరైన వసుంధర మాట్లాడుతూ లింగ అసమానతతో పాటు సామజిక అసమానతలపై కూడా మహిళలు చురుకుగా పోరాడాల్సిన అవసరం ఉందని అన్నారు. పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు మాట్లాడుతూ శాసన సభలలో మహిళల భాగ స్వామ్యం పెరగాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. మహిళలలో ప్రశ్నించే తత్వం పెరగాలి అన్నారు. యుటిఎఫ్ రాష్ట్ర సహాధ్యక్షురాలు ఏఎన్. కుసుమకుమారి మాట్లాడుతూ మహిళలు ప్రతి ఒక్కరూ విద్యావంతులు కావాలన్నారు. మహిళలు విద్యావంతులు అయ్యి ఉంటే ఆకుటుంబం అభివృద్ధి దిశగా అడుగులు వేస్తుందని అన్నారు. కుటుంబ వ్యవస్థ నుంచే స్వేచ్ఛా, సమానత్వం భావనలు ఆచరించాలి అన్నారు. కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బి.ఆదిలక్ష్మి, యం.కళాధర్, జిల్లా కార్యదర్శులు జి.వి. ధనలక్ష్మి, షకీలా బేగం, ఐద్వా జిల్లా కార్యదర్శి ఎల్.అరుణ, సిఐటియు నాయకులు బేబీ, రాధ తదితరులు పాల్గొన్నారు.మహిళా ఉపాధ్యాయులు, వివిధ రంగాలకు చెందిన మహిళలు పాల్గొన్నారు. తొలుత విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి.

ప్రజాశక్తి - పెదనందిపాడు రూరల్ : కనీస పని గంటల, ఇతర హక్కుల కోసం జరిగిన కార్మిక పోరాటానికి స్ఫూర్తిగా మార్చి 8న అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని నిర్వహించుకుంటున్నామని ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె పద్మ తెలిపారు. శుక్రవారం పెదనందిపాడు తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రంలో మహిళలు సమస్యలు వాటి పరిష్కారాలపై సిఐటియు పెదనందిపాడు మండల అధ్యక్షురాలు ఫణిదపు భువనేశ్వరి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సదస్సులో ఆమె మాట్లాడారు. పోరాట స్ఫూర్తితో మహిళలందరూ సమానత్వం, హక్కుల సాధన కోసం అవసరమైన చట్టాలను రూపొందించుకోవడానికి ప్రభుత్వాలపై ఒత్తిడి తీసుకురావాలన్నారు. బేటీ బచావో- బేటీ పడావో కార్యక్రమాన్ని మాటలలో కాకుండా చేతలలో తీసుకురావాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై ఉందన్నారు. చట్టసభలలో మహిళలకు 33శాతం రిజర్వేషన్ కల్పించడంలో ప్రభుత్వాలు అలసత్వం వహిస్తున్నాయని పార్లమెంటులో బిల్లు ఆమోదించిన ఇంకా అమలులోకి రాలేదు అన్నారు. వెంటనే మహిళా రిజర్వేషన్ బిల్లును అమలు చేయాలని కోరారు. అదేవిధంగా పురుషుల ఆలోచన విధానాలలో కూడా మార్పులు రావాలని, లింగ సమానత్వం ఉండాలని, గృహహింస, లైంగిక వేధింపులు వంటి వాటికి దూరంగా ఉండాలన్నారు. తమ సమస్యలపై మహిళలు ముందుకొచ్చి పోరాడాల్సిన ఆవశ్యకతను, మహిళా దినోత్సవం సందర్భంగా స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వం ఉత్తమ ఉపాధ్యాయురాలుగా పురస్కారం అందుకున్న ఉపాధ్యాయురాలు మక్కెన జవహర్ రాణి ని మహిళా దినోత్సవం సందర్భంగా ఐద్వా జిల్లా అధ్యక్షురాలు కె పద్మ, సిఐటియు నాయకురాలు పి భువనేశ్వరి, కుట్టు శిక్షణ టీచర్ నల్లమోతు భారతి ఘనంగా సన్మానించారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకోవాలని మహిళలకు సూచించారు. కార్యక్రమాన్ని ఉద్దేశించి బాపట్ల రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బండి శంకరయ్య, తేళ్ల నారాయణ విజ్ఞాన కేంద్రం ట్రస్ట్ కన్వీనర్ దొప్పలపూడి రమేష్ బాబు, ఎస్ టి యు రాష్ట్ర నాయకులు గేరా మోహన్ రావు ప్రసంగించారు. కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు ముద్దన వెంకటేశ్వర్లు, కొత్త వెంకటశివరావు, షేక్ షమీ, మర్రి లక్ష్మి, పటాన్ సలీం తేళ్ళ జీవన్ పాల్గొన్నారు.

ప్రజాశక్తి-తెనాలిరూరల్ : స్థానిక చెంచుపేట ప్రజాసంఘాల కార్యాలయంలో గురువారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించారు. అంగన్వాడి జిల్లా అధ్యక్షురాలు ఎవిఎన్ కుమారి అధ్యక్షతన కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కొల్లిపర బాబు ప్రసాద్ మాట్లాడారు. జనాభాలో 50 శాతం నిర్లక్ష్యానికి, అణిచి వేతకు, దోపిడీకి నిందలకు మహిళలు గురౌతుంటే సమాజంలో ప్రగతిని సాధించటం సాధ్యమేనా అని ప్రశ్నించారు. సంతాన పునరుత్పత్తి, పెంపకం, భవిష్యత్ తరాల అభివృద్ధికి, భరోసా ఇస్తున్నది మహిళలే అనటంలో అతిశయోక్తి లేదన్నారు. ప్రపంచ వ్యాప్తంగా అనేక చట్టాలు పాలసీలు వచ్చాయికానీ అసమానతలపై, లింగ వివక్షలపై ప్రభుత్వం తెచ్చిన చట్టాలేవి ఉపయోగకరంగా లేవన్నారు. అసలు మహిళా సాధికారతకు దోహదపడే అంశాలు పరిసీలిస్తే స్త్రీలకు విద్య, శారీరక, మానసిక, సామాజిక, తాత్విక ఆరోగ్యాలతోపాటు లీగల్ రైట్స్, రాజకీయంగా పరిపక్వత సాదించుకోవడం ఎంతో అవసరమన్నారు. కేవలం పాలసీలు, చట్టాల ద్వారా సుదీర్ఘకాలం శాంతి, ప్రగతిని మహిళలు సాధించలేరన్నారు. నిజమైన సాధికారిత అంటే, మహిళ హక్కులను సమాజం గుర్తించిననాడే స్త్రీలకు నిజమైన సాధికారత లభించినట్లన్నారు. సమాజంలో మహిళలకు స్వేచ్ఛ స్వాతంత్ర్యం వుండాలన్నారు. సమాన అవకాశాలు హక్కులు మహిళలకు కల్పించాలని ప్రభుత్వాలను కోరారు. మహిళ సాధికారతకు, వారి ఎదుగుదలకు సిఐటియు, ఐద్వా సంఘాలు కృషి చేయాలని కోరారు. కార్యక్రమంలో లావణ్య వందన సమర్పణ చేశారు. హసీనా బేగం, సునీత, సుజాత, కనకదుర్గ, పుష్ప, ఆదిలక్ష్మి, సువర్ణ, ఈశ్వరి, ఆశాబి, చంద్ర కళ, శివ లక్ష్మి, హుస్సేన్ వలి, జొనేష్, వెంకట సుబ్బయ్య, రవి కుమార్, శివకష్ణ, సాంబశివరావు, శ్రీనివాస రావు, నారాయణరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తాడికొండ : రాజ్యాంగంలో మహిళలకు ప్రత్యేక హక్కులు కల్పించబడ్డాయని బందర్ పోర్టు ఎండి మేకతోటి దయాసాగర్ అన్నారు. తాడికొండ సొసైటీ కార్యాలయ ఆవరణలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు బెజ్జం సాయి ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా దయాసాగర్ మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో మహిళల కోసం విద్య ,వారసత్వ, సమాన, ఆస్తి హక్కులు కల్పించబడ్డాయన్నారు. ఈ సందర్భంగా మహిళలను

మాట్లాడుతున్న కె.పద్మ

మాట్లాడుతున్న సిఐటియు నాయకులు కెబి ప్రసాద్

సన్మానించారు. కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు రెడ్డి త్రివేణి, సర్పంచ్ తోకల సరోజినీ నరసింహారావు, జొన్నలగడ్డ సర్పంచ్ మబ్బు శిరీష మాదాసు రత్నకుమారి, పలువురు ఎంపీటీసీలు, వార్డు మెంబర్లు మహిళలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి తెనాలి : మహిళాభ్యుదయంలో దేశం ప్రపంచంలోనే అగ్రగామిగా ఉండాలని, మహిళలు అన్ని రంగాలలోనూ రాణించాలని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా రీజినల్ అధికారి నోరి ప్రసాద్ అన్నారు. స్థానిక గాంధీచౌక్లోని ఎస్బిఐ ప్రాంతీయ కార్యాలయంలో శుక్రవారం మహిళా దినోత్సవ వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా బ్యాంకు మహిళ సిబ్బంది జెఎంజె మహిళా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైనీని సత్కరించారు. ఈ సందర్భంగా ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆర్ఎం మాట్లాడుతూ అన్ని రంగాల్లో ముందుంటున్న మహిళలు అంతరిక్షానికి వెళ్లే వరకు ఎదిగారని, ఇది శుభ పరిణామం అన్నారు. డాక్టర్ సిస్టర్ షైనీని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మహిళా సిబ్బంది ప్రియాంక, అలేఖ్య, చందనా ఘనంగా సత్కరించారు . ఈ సందర్భంగా భారతీయ స్టేట్ బ్యాంక్ సిఎస్ఆర్ యాక్టివిటీ కింద మూడు కుట్టు మిషన్లను తాడిశెట్టి పూజిత, షేక్ రజియా, సాధికలకు అందజేశారు. కార్యక్రమంలో చీఫ్ మేనేజర్ వెంకటేశ్వరరావు, హెచ్ఆర్ మేనేజర్ పవన్ కుమార్, ప్రేమ్ కుమార్ రీజియన్ పరిధిలోని బ్యాంక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి-గుంటూరు : అన్ని రంగాలలో చైతన్యంతో మహిళలు ముందడుగు వేసినప్పుడే సమాజం అభివద్ధి చెందుతుందని జనసాహితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బి.అరుణ అన్నారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఎపిటిఎఫ్ గుంటూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో కొరిటపాడులోని ఓరియంటల్ హైస్కూల్లో ఎపిటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు పి.పార్వతి అధ్యక్షతన మహిళా సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో అరుణ మాట్లాడుతూ అవకాశాలు అంది పుచ్చుకుని అన్ని రంగాలలో మహిళలు ముందడుగు వేయాలన్నారు.1908లో న్యూయార్క్ నగర నూలు మిల్లు కార్మికులు నిర్వహించిన పోరాట స్ఫూర్తితో మన హక్కుల కోసం నిరంతరం పోరాటాలు చేయాలని అన్నారు. వందేళ్లక్రితం క్రితం మానవ హక్కులు లేని రోజుల్లో మహిళల హక్కులు ఊహించుకోలేమన్నారు.ఇంత సాధించినా ఇప్పటికీ మహిళలు గహం దగ్గర నుండి కార్యాలయంలలో పనిచేసే చోట వివక్షకు గురి అవుతూనే ఉన్నారన్నారు.కార్యక్రమంలో ఎపిటిఎఫ్ ఎన్టిర్ కష్ణా జిల్లా అధ్యక్షులు, రచయిత వి.రాధిక, ఎపిటిఎఫ్ పూర్వ ఉపాధ్యక్షులు బి.మల్లీశ్వరి, జిల్లా మహిళా కార్యవర్గ కన్వీనర్ డి. నాగభారతి, జిల్లా గౌరవ అధ్యక్షులు టి.రామలీల, ఎపిటిఎఫ్ గుంటూరు జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు కె.బసవలింగారావు, మహమ్మద్ ఖాలీద్ తదితరులు పాల్గొన్నారు.

ఐద్వా ఆధ్వర్యంలో ర్యాలీ

ప్రజాశక్తి - మంగళగిరిరూరల్

అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని మంగళగిరి మండలం కాజా గ్రామంలో గురువారం రాత్రి గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ ర్యాలీ కార్యక్రమంలో విజయలక్ష్మి, బి.కోటేశ్వరి, వాసు, దుర్గా, కుమారి, లక్ష్మి, సుమ, హైమావతి, అవుతూ విజయలక్ష్మి, రోజా, మాధవి, స్రవంతి, రమాదేవి, పద్మ, మల్లిక, లక్ష్మి పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాణిక్య వర ప్రసాద్

కుల నిర్మూలనతోనే మహిళల విముక్తి

మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి : భారత దేశంలో కుల నిర్మూలనతోనే మహిళల విముక్తి సాధ్యమని మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని విసికే పార్టీ రాష్ట్ర మహిళా విభాగం అధ్యక్షురాలు కె.జయసుధ ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక కొరటాల భవన్ లో సభ జరిగింది. ఈ సభకు ముఖ్య అతిథిగా హాజరైన మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్ మాట్లాడుతూ మన దేశంలో మహిళల విముక్తి కోసం ప్రపంచ మేధావి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ సమగ్ర అధ్యయనం చేసి పార్లమెంట్లో హిందూ కోడ్ బిల్లు కోసం మన న్యాయ శాఖ మంత్రి పదవికి రాజీనామా చేశాడని తెలిపారు. ఆయనకు ముందు పూలే దంపతులు సమాజంలో అన్ని వర్గాల స్త్రీలకు విద్య నందించి భారతదేశంలో విజ్ఞాన విప్లవానికి నాంది పలికారని అన్నారు. మహిళలు తమ స్వశక్తితో పోరాడి తమ సమస్యలను తామే పరిష్కరించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా రిటైర్డ్ డిఈవో కె.ఎఫ్.సత్యప్రియ, కులాంతర వివాహం చేసుకున్న రవికుమార్ దంపతులకు సన్మానం జరిగింది. కార్యక్రమంలో విసికే పార్టీ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎన్.జె.విద్యాసాగర్, ఉగ్గం సాంబశివ రావు, పి.వి.రమణయ్య, ప్రముఖ అంబేద్కర్ పిల్లి సుజాత, వేంపాటి విజయలక్ష్మి, డాక్టర్ ఎన్.అంజయ్య, రిటైర్డ్ ప్రొఫెసర్ కె.ఏబేలు పాల్గొన్నారు.

అవినీతిని నిరూపిస్తే రాజకీయ సన్యాసం

ప్రజాశక్తి-గుంటూరు జిల్లా ప్రతినిధి

గత ఐదేళ్లలో తాను, తన తండ్రి ముస్తాఫా అవినీతికి పాల్పడినట్టు నిరూపిస్తే తాను రాజకీయ సన్యాసం తీసుకుంటామని గుంటూరు తూర్పు వైసిపి అభ్యర్థి నూరిఫాతిమా తెలిపారు. శుక్రవారం తన కార్యాలయంలో ఆమె మీడియాతో మాట్లాడుతూ సుమారు కోటి తొంభై ఎనిమిది లక్షల నిధులను కేటాయించి నిర్మించనున్న మైనారిటీ కమ్యూనిటీ హాల్ లైబ్రరీ శంఖుస్థాపన కార్యక్రమంలో తూర్పు నియోజకవర్గ టిడిపి నేత నసీర్ అహ్మద్ వ్యవహరించిన తీరు దుర్మార్గమని నూరి ఫాతిమా మండిపడ్డారు. 2014 నుంచి 2019 వరకు ఐదు సంవత్సరాల కాలంలో టిడిపి చేసిన అభివృద్ధి శూన్యం అన్నారు. గతంలో వారు చేయలేకపోయిన అభివృద్ధి కార్యక్రమాలను తాము చేసి చూపిస్తుంటే చూసి ఓర్వలేని టిడిపి నేతలు నీచ రాజకీయాలు చేస్తున్నారని ఆమె ధ్వజమెత్తారు. గత ఐదేళ్లలో తూర్పు నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధి వల్లే వచ్చే ఎన్నికల్లో ప్రజలను తనను గెలిస్తారని ఆమె ధీమా వ్యక్తం చేశారు.

వాసవి క్లబ్ వనిత ఆధ్వర్యంలో వేడుకలు

ప్రజాశక్తి - వినుకొండ

పట్టణంలోని స్థానిక గుంటి ఆంజనేయ స్వామి దేవస్థానంలోని మండపంలో వాసవి క్లబ్ వనిత వినుకొండ ఆధ్వర్యంలో 20 సంవత్సరాల వేడుకలు, నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమం, మహిళా దినోత్సవం వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇంటర్నేషనల్ డైరెక్టర్ (మల్టిపుల్) ఖజ్జాయం విజయలక్ష్మి విచ్చేశారు. ఆత్మీయ అతిథిగా వాసవి క్లబ్ జిల్లా గవర్నర్ కొలిశెట్టి శివ సుబ్రహ్మణ్యం విచ్చేసి నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ విజయలక్ష్మి మాట్లాడుతూ మున్ముందు కూడా ఇంకా మరిన్ని సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నట్లు చెప్పారు. అనంతరం నూతన కార్యవర్గం చేత ప్రమాణ స్వీకారం చేయించారు. పూర్వ వనిత క్లబ్ ప్రెసిడెంట్స్ అందరినీ ఘనంగా సన్మానించారు. 20 మంది పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. కార్యక్రమంలో జిల్లా గవర్నర్ సుబ్రహ్మణ్యం జిల్లా క్యాబినెట్ సెక్రటరీ తవ్వా నాగమల్లేశ్వరరావు, ఇంటర్నేషనల్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ గుడిపాటి చంద్రశేఖర్ పాల్గొన్నారు.

కలలకు రెక్కలు పథకం హర్షణీయం

ప్రజాశక్తి - వినుకొండ

టీడీపీ - జనసేన అధికారం లోకి వచ్చిన తరువాత ఉమ్మడి ప్రభుత్వం లో కలలకు రెక్కలు పథకం ప్రారంభిస్తామని భువనేశ్వరి చేసిన ప్రకటన హర్షణీయమని శివశక్తి ఫౌండేషన్ చైర్మన్ గోనుగుంట్ల లీలావతి అన్నారు. శుక్రవారం టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుభాకాంక్షలు తెలిపారు. పార్టీ అధినేత చంద్రబాబు మరియు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఇద్దరూ కలిసి ఏపీలో మహిళా దినోత్సవ సందర్భంగా 'కలలకు రెక్కలు' పథకం తీసుకొస్తామని హామీ ఇవ్వడం, భువనేశ్వరి ఆ పథకం బ్రోచర్‌ని ప్రారంభించడం జరిగిందన్నారు. ఇంటర్ పూర్తి చేసుకుని ఉన్నత చదువులకు వెళ్ళాలనుకునే విద్యార్థినుల కోసం ఈ పథకం ఉపయోగపడుతుందని చెప్పారు. ఈ పథకం కింద ప్రొఫెషనల్ కోర్స్ లు నేర్చుకునే విద్యార్థినులకు ప్రభుత్వ గ్యారెంటీ తో బ్యాంక్ రుణాలు తీసుకోవచ్చని అన్నారు. సమావేశంలో కౌన్సిలర్లు పత్తి వేదవతి, పి. అంజలీ దేవి, ఎం.ఆదిలక్ష్మి,ఎం.చౌడమ్మ,బి.లక్ష్మి పాల్గొన్నారు.

టైలర్ కుటుంబానికి ఆర్థిక సహాయం

ప్రజాశక్తి-అచ్చంపేట

అచ్చంపేటలో ఇటీవల మృతి చెందిన టైలర్ గడ్డం సుబ్బారావు కుటుంబానికి అచ్చంపేట మండలం టైలర్స్ అసోసియేషన్ శుక్రవారం ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు సందే పోగు గాంధీ మాట్లాడుతూ ఎంతో కాలంగా టైలర్ వృత్తిని జీవనోపాధిగా చేసుకుంటూ కుటుంబాన్ని పోషిస్తున్న సుబ్బారావు గుండె నొప్పితో మృతి చెందడం బాధాకరమన్నారు. మృతుడి భార్య వెంకట రమణకు ఆర్థికసాయం అందించారు. కార్యక్రమంలో గౌరవాధ్యక్షులు టి.ఆంజనేయులు, డి.వీరభద్రం, పి. ఏడుకొండలు, కె.కిరణ్, షేక్ తయ్యబ్, షేక్ మౌలాలి షేక్ సుభాని పాల్గొన్నారు.

మాచర్లలో

విజయపురిసౌత్‌లో..

శైవక్షేత్రాలకు పోటెత్తిన సందర్శకులు

ప్రజాశక్తి - రెంటచింతల

మహాశివరాత్రి సందర్భంగా సత్రశాలలోని శ్రీ గంగా భ్రమరాంబ సమేత మల్లికార్జున స్వామి ఆలయంలో శుక్రవారం సందర్శకులు బారులు తీరారు. ఆయా సామాజిక వర్గాలకు చెందిన సత్రాలలో సుమారు 20వేల మందికి అన్నదానం జరిగింది. స్థానిక పరాశక్తి సిమెంట్ ఫ్యాక్టరీ యాజమాన్యం ఉచితంగా ప్రసాదం, మంచినీటి సదుపాయం ఏర్పాటు చేశాయి. స్థానిక ఎస్సై నారాయణరెడ్డి ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. ఈవో నెమలిరెడ్డి ట్రస్ట్ బోర్డు చైర్మన్ బ్రహ్మారెడ్డి భక్తులకు సకల ఏర్పాట్లు చేశారు. ఆలయాన్ని సందర్శించిన వారిలో పదవ అదనపు సెషన్స్ జడ్జి జి.వెంకటేశ్వర్లు, పల్నాడు జిల్లా ఎస్పీ రవిశంకర్‌రెడ్డి, ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి,ఎమ్మెల్సీ జంగా కృష్ణమూర్తి ,టిడిపి మాచర్ల ఇన్చార్జి జూలకంటి బ్రహ్మారెడ్డి ఉన్నారు.

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా

కోటప్పకొండలోని శ్రీ త్రికోటేశ్వరున్ని ఆంధ్రప్రదేశ్ హైకోర్టు జస్టిస్ బొప్పూడి కృష్ణమోహన్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయ కార్యనిర్వాహణ అధికారి జి.శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు.

ప్రజాశక్తి - వినుకొండ

వినుకొండ మండలంలోని విఠంరాజుపల్లి సాయి బృందావనం ఆవరణలో శాంతి ఆశ్రమం ట్రస్ట్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమాల్లో పల్నాడు జిల్లా టిడిపి అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు భార్య జి.లీలావతి పాల్గొన్నారు. కార్యక్రమంలో.. పివి సురేష్ బాబు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

వినుకొండలోని గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో శ్రీశైలం త్రిపురాంతకం, మానేపల్లి కోటప్పకొండ వెళ్లే ఆర్టీసీ డ్రైవర్లు, కండక్టర్లకు, సిబ్బందికి అన్నం, పులిహోర, వాటర్ బాటిల్స్ అందజేశారు ముఖ్యఅతిథులుగా ఆర్టీసీ డిఎం మేనేజర్ కోటేశ్వర నాయక్ శ్రీనివాసరెడ్డి, జి. రాఘవ, సినీ నిర్మాత లగడపాటి శ్రీనివాసరావు పాల్గొన్నారు. అలాగే, గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎండను తట్టుకునేలా వైట్ టోపీలు అందజేశారు. కార్యక్రమంలో ఎం.సురేష్ వి.ప్రశాంత్, జి. గోవిందయ్య, ఎ.శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు

వినుకొండ మండలంలోని మన్నేపల్లి తండాలో శ్రీలక్ష్మీనరసింహస్వామి దేవస్థానం తిరుణాల సందర్భంగా వినుకొండ నియోజకవర్గం జనసేన పార్టీ సమ న్వయ కర్త కొంజేటి నాగశీను ఉచిత మజ్జిగ పంపిణీ చేశారు.

ప్రజాశక్తి-సత్తెనపల్లి టౌన్

మహాశివరాత్రి సందర్భంగా శుక్రవారం స్థానిక శివాలయం వద్ద దుర్గాసమేత కాశీవిశ్వేరుని ధర్మకర్తల మండలి సభ్యులు, రిటైర్డ్ ఉద్యోగి అంకాళ్ళ ప్రభుదాస్ ప్రసాదాలు పం పిణీ చే శా రు. ఈ

సందర్భంగా ప్రభు దాస్ మాట్లాడుతూ ప్రసాదం పం పిణీ చేయడంపై సంతోషం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో ప్రభుదాస్ భార్య జయంతి పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మాచర్ల

మాచర్ల పరిసర ప్రాంతాల్లోని శైవ క్షేత్రాలన్నీ సందర్శకులతో కిటకిటలాడాలి. పట్టణంలోని రామప్ప దేవాలయం, దుర్గి మండలం తేరాల్లోని సిద్దేశ్వర స్వామి ఆలయం శివరాత్రి సందర్భంగా వేడుకలు జరిగాయి.దుర్గి మండలం తేరాల సిద్దేశ్వర స్వామి ఆలయ వద్ద వేడుకలలో కెసిపి సిమెంట్ ఫ్యాక్టరీ ఆధ్వర్యంలో మహా అన్నదానం నిర్వహించింది. ఈ సందర్భంగా

సత్రశాలలో..

కెసిపి జనరల్ మేనేజర్ రమణారావు మాట్లాడుతూ ప్రతి ఏడాది ఇక్కడ వేడుకలకు కెసిపి సంస్థ ద్వారా సహాయ సహకారాలు అందిస్తూ ఉంటా మన్నారు. పదివేల మందికి పైగా సందర్శ కులకు అన్న ప్రసాదాలు అందిస్తున్నట్లు చెప్పారు. కార్యక్రమంలో కెసిపి అధికారులు వెంకటేశ్వరరావు, శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - విజయపురిసౌత్

శివరాత్రి సందర్భంగా నాగార్జున సాగర్ జలాశయం మధ్యన సింహపురి కొండపై వెలసిన ఏలేశ్వరస్వామి జాతరకు రెండు తెలుగు రాష్ట్రాల భక్తులు భారీగా తరలి వచ్చారు. ఏపీ పర్యాటక శాఖ ఆధ్వర్యంలో అనుపు నుంచి ప్రత్యేక లాంచీ సర్వీసులను ఏలేశ్వరం గట్టుకు నడిపారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు అన్నదాన కార్యక్రమం చేపట్టారు. అనుపు వద్ద మాచర్ల రూరల్ సీఐ కె.సురేష్ పర్యవేక్షణలో విజయపురిసౌత్ ఎస్ఐ డి వి కొండారెడ్డి రెడ్డి ఆధ్వర్యంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.ఏపీ పర్యాటక శాఖకు లాంచీ ల ఆదాయం రూ.2.73 లక్షల ఆదాయం సమకూరింది. అలాగే విజయపురి సౌత్ లోని లాంచీ స్టేషన్ వద్ద శివాలయాన్నీ సందర్శకులు వెళ్లారు. విజయపురిసౌత్‌లోని పేటెరమ్మ దేవాలయంలో ఆలయ ధర్మకర్త మమ్ములేటి సాంబశివరావు ఆధ్వర్యంలో శ్రీ గంగా పార్వతీ సమేత అమరలింగేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం నిర్వహించారు. అనంతరం అన్నందానం చేశారు.

ప్రజాశక్తి-ముప్పాళ్ళ

మహాశివరాత్రి సంద ర్భంగా మండలంలోని గ్రామా ల్లోని పలు శివాలయాలు సంద ర్శకులతో కిక్కిరిసి పోయింది. మండల పరిసర గ్రామాల నుంచి సందర్శకులు అధిక సం ఖ్యలో కోటప్పకొండ శైవక్షేత్రానికి తరలి వెళ్ళారు. ఈ సందర్భంగా పండుగ పూట తెల్లవారు జామునే నుంచే ప్రతి ఏటా సత్తెనపల్లి నుంచి ప్రభలు ఊరేగింపుగా కోటప్పకొండకు తరలి వెళ్ళ డం జరుగుతుంది. మండలంలోని గ్రామాల గుండా ప్రభలు

వెళ్ళే క్రమం లో మండల కేంద్రమైన ముప్పాళ్ల నుంచి కోటప్పకొండకు వెళుతుం టాయి.ఈ ప్రభలను కొండకు తరలించేటప్పుడు ఎద్దుల జతలు, కోడె దూడల జతల సహాయంతో తరలిస్తారు. ప్రభలను చూసేందుకు ప్రజలు ఆసక్తి కనబరిచారు.

వినుకొండలోని గంగినేని ఫౌండేషన్ ఆధ్వర్యంలో..

వినుకొండ మండలంలోని మన్నేపల్లి తండాలో మజ్జిగ పంపిణీ..

డెల్టాకు ఒక తడి నీరు అందించాలి

దుగ్గిరాల సమావేశంలో నాయకుల డిమాండ్

ప్రజాశక్తి దుగ్గిరాల

కృష్ణా పశ్చిమ డెల్టా పరిధిలోని తెనాలి డివిజన్, బాపట్ల జిల్లాల పరిధిలో బోర్లలో నీరు అడుగంటి పోయాయని మొక్కజొన్న, జొన్న పంటలు ఎండిపోయే పరిస్థితి ఏర్పడిందని, పంట రక్షించుకోవడానికి ఒక తగి నీళ్లు అందించాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకర్ ప్రభుత్వాన్ని కోరారు. మండల కేంద్రం దుగ్గిరాలలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ సాగునీరు, చెరువులు నింపుకోవడానికి తాగునీరు అందించాలన్నారు. నీటి విడుదలలో అధికార యంత్రాంగా తాత్సారం చేస్తుందని విమర్శించారు. డెల్టా ఆధునీకరణ కోసం నిధులు కేటాయించినప్పటికీ పనులు చేపట్టలేదన్నారు. వెంటనే ప్రారంభించా లన్నారు. బాపట్ల జిల్లా నాయకులు సిహెచ్ గంగయ్య మాట్లాడుతూ కొమ్మమూరు కెనాల్ పరిధిలో ఉన్న పొలాలు మిచౌంగ్ తుపానుతో నష్టపోయి, రెండో పంట వేసుకున్నారని ఆది 20రోజుల్లో చేతికి వస్తుందని, ఒక్క తడి నీరు ఇచ్చి రైతుల్ని ఆదుకోవాలన్నారు. ప్రస్తుతం వేరుశనగ, మిరప పైరు కోతకు సిద్ధంగా ఉన్నాయని అటువంటి పరిస్థితుల్లో కాలువలో నీరు నిలిపివేశారన్నారు. ఈ చర్యలతో రైతులు రెండో పంటకూడా నష్టపోయే ప్రమాదముందన్నారు. నీళ్లు లేక రైతులు ట్యాంకు రూ.2500లతో కొనుగోలు చేసి పంటలను కాపాడుకుంటున్నారన్నారు. దీనితో రైతులపై ఆర్థిక భారం పడుతుందని, వెంటనే ఒక తడి నీరు వదిలి రైతులను ఆదుకోవాలని అన్నారు. బాపట్ల జిల్లా రైతు సంఘం నాయకులు వేములపల్లి వెంకటరామయ్య మాట్లాడుతూ ఉమ్మడి గుంటూరు జిల్లా రైతాంగం డ్రైనేజీ వ్యవస్థ సక్రమంగా లేక తుపానులో తీవ్రంగా నష్టపోయారన్నారు. చేలలో మురుగు బయటకు పోయే మార్గం లేక పంటలు దెబ్బతిన్నాయ న్నారు. ఉపాధి పనుల ద్వారా మురుగు తీత చేపట్టాలన్నారు. దీనివల్ల రైతులకు ప్రయోజనం, ఉపాధి కూలీలకు పని దొరుకుతుందన్నారు. రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ములకా శివసాంబిరెడ్డి మాట్లాడుతూ తెనాలి, కొల్లిపర మండలాల్లో మురుగు కాలవలలో గుర్రపు డెక్క విపరీతంగా పెరిగి ఉన్నదని దీనివలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని వేసవిలో యుద్ధ ప్రాతిపదికన తొలగింపు పనులు చేపట్టాలని, శిథిలావస్థకు చేరిన లాకులు పునర్ నిర్మించాలని, ఇసుక బస్తాలతో కాకుండా కాలువ గట్లు శాశ్వతంగా పటిష్టపరచాలన్నారు. కార్యక్రమంలో వ్యకాస నాయకులు జెట్టి బాలరాజు, కౌలు రైతు సంఘం నాయకులు భీమవరపు అమ్మిరెడ్డి మాట్లాడారు. పెనుమూలి, కంఠం రాజు కొండూరు గ్రామాల్లో బోర్లలో నీరు ఇంకిపోయి గేదలకు కూడా నీటి సమస్య వచ్చిందన్నారు. పెసర్లంక రైతు రామస్వామి మాట్లాడుతూ మొక్కజొన్న జొన్న చేలు తడపటానికి 20 నుండి 30 లీటర్ల డీజిల్ అవసరమవుతుందని, ఎకరాకు రూ.10వేలు అదనంగా ఖర్చవుతుందన్నారు. ప్రతి సంవత్సరం శివరాత్రికి నీరు ఇచ్చేవారు ప్రస్తుతం నీరు విడుదల చేయలేదు. ఒక తడి నీరు విడుదల చేసినట్లయితే లంక ప్రాంతంలో రైతులకు మేలు జరుగుతుందన్నారు.

డెల్టాకు నీరందించాలని కోరుతున్న రైతు సంఘం నాయకులు

జిఎన్ సాయిబాబా విడుదల ప్రజాస్వామ్యవాదులకు సంతోషం

ప్రజాశక్తి-గుంటూరు

కర్కశమైన ఉపా చట్టానికి బలైన ప్రొఫెసర్ జిఎన్.సాయిబాబా పదేళ్ల జైలు జీవితం తర్వాత నిర్దోషిగా విడుదల కావటం ప్రజాస్వామ్యవాదులందరికీ సంతోషం కలిగించే అంశమని అవగాహన సంస్థ కార్యదర్శి కొండా శివరామిరెడ్డి ఒక ప్రకటనలో పేర్కొన్నారు. పాలకులు ఎంత నిర్ధయగా, నిరంకుశంగా, కుట్రపూరితంగా వ్యవహరిస్తారో ప్రొఫెసర్ సాయిబాబా కేసు ఒక ఉదాహరణ అన్నారు. ఢిల్లీ యూనివర్సిటీలో ప్రొఫెసర్‌గా ఉన్న ఎపికి చెందిన ప్రొఫెసర్ సాయిబాబాను మవోయిస్టులతో సంబంధాలు ఉన్నాయనే నెపంతో మహారాష్ట్ర ప్రభుత్వం కేసు మోపి, పదేళ్లు జైల్లో ఉండటానికి కారణం అయ్యిందన్నారు. 90 శాతం వైకల్యంతో పోలియో బాధితుడైన సాయిబాబా జైల్లో నానా ఇబ్బందులు ఎదుర్కొన్నారని, బెయిలు కోసం పెట్టుకున్న విజ్ఞప్తులన్నీ బుట్టదాఖలు అయ్యాయన్నారు. తాను ప్రాణాలతో బయటకు వస్తానని అనుకోలేదని సాయిబాబా చేసిన వ్యాఖ్య దేశ న్యాయవ్యవస్థపై పొగచూరుతున్న అపనమ్మకానికి ప్రతీక అన్నారు. ఇప్పటికైనా కేంద్రం కళ్లు తెరవాలని అన్నారు.

ముగిసిన జెఎంజె విద్యార్థుల ఎన్ఎస్ఎస్ శిబిరం

ప్రజాశక్తి-తెనాలిరూరల్ :తెనాలి రూరల్ గ్రామం చావావారిపాలెంలో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరం శుక్రవారంతో ముగిసింది. స్థానిక సుల్తానాబాద్ జెఎంజె కళాశాల సౌజన్యంతో గత వారం రోజులుగా ఏర్పాటు చేసిన శిబిరంలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు స్వచ్ఛందంగా సహకరించారు. చావా వారిపాలెం గ్రామంలో వీధులు, కాల్వలను శుభ్రం చేయడంతో పాటు పర్యావరణానికి మేలుచేసే మొక్కలను నాటారు. పర్యావరణ పరిరక్షణ, ఆరోగ్య సూత్రాలపై అవగాహన కల్పించారు. సర్ఫ్, ఫినాల్, జండూభామ్ తయారీలో శిక్షణానిస్తూ ఉచిత హెల్త్ క్యాంపులను నిర్వహించారు. అక్షరం రానివారికి సంతకం చేయడం నేర్పించి పలు ఆటలుపోటీలు నిర్వహించినట్లు జెఎంజె కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైనీ తెలిపారు.. ఆటల పోటీల్లో గెలుపొందిన గ్రామస్తులకు బహుమతులు ప్రధానం చేసామన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారిణి డాక్టర్ అరుణ సుజాత పర్యవేక్షణలో జరిగిన కార్యక్రమంలో తెనాలి 28వ వార్డు కౌన్సిలర్ యతాటి అనిల్, గ్రామ సర్పంచ్ ఘంటా కిరణ్, ఫిలిప్, బెంజిమన్ పాల్గొన్నారు.

గ్రామస్తులతో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ షైనీ, కౌన్సిలర్ అనిల్, సర్పంచ్ కిరణ్ తదితరులు

మురుగుడు లావణ్యకు రోశయ్య అభినందనలు

ప్రజాశక్తి - మంగళగిరి

వైసిపి గుంటూరు నియోజకవర్గ పార్లమెంట్ సమన్వయకర్త కిలారి రోశయ్య మంగళగిరి నియోజకవర్గ వైఎస్ఆర్ సిపి సమన్వయకర్త మురుగుడు లావణ్య నివాసంలో శుక్రవారం మర్యాదపూర్వకంగా కలిశారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రోశయ్య మాట్లాడుతూ వైసిపి మంగళగిరి అసెంబ్లీ సీటు లావణ్యకు రాష్ట్ర ముఖ్య మంత్రి జగన్మోహన్‌రెడ్డి కేటాయించడం శుభ సూచకమని అన్నారు. అందులోనూ బీసీ మహిళకు సీటు కేటాయించడం వైఎస్ఆర్సిపి కే సాధ్యమని అన్నారు.

చిర్రావూరిలో కుట్టు మిషన్లు పంపిణీ చేస్తున్న టిడిపి నాయకులు

టిడిపి ఆధ్వర్యంలో 25 మందికి కుట్టు మిషన్లు పింపిణీ

ప్రజాశక్తి - తాడేపల్లి రూరల్ :ఎంటిఎంసి పరిధిలోని చిర్రావూరు గ్రామంలో గురువారం రాత్రి తెలుగుదేశం పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ స్ఫూర్తితో, టిడిపి చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు సహకారంతో 25 మంది మహిళలకు కుట్టు మిషన్లను టిడిపి నాయకులు అందజేశారు. ఈ సందర్భంగా తెలుగుదేశం తాడేపల్లి మండల అధ్యక్షులు అమరా సుబ్బారావు, టిడిపి చిర్రావూరు గ్రామ అధ్యక్షులు వీరిశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ పేద బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటుందని అన్నారు. రాబోయే రోజుల్లో ప్రతి ఇంటికి సంక్షేమం అందించే దిశగా నారా లోకేష్ పనిచేస్తున్నారని ఆయన అన్నారు. కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకి దేవి, టిడిపి తాడేపల్లి మండల ప్రధాన కార్యదర్శి కొల్లి శేషు, జనసేన పార్టీ తాడేపల్లి మండల అధ్యక్షులు సామల నాగేశ్వరరావు, జనసేన పార్టీ మండల ప్రధాన కార్యదర్శి లాల్ చంద్ తదితరులు పాల్గొన్నారు.

70 మందికి కుట్టుమిషన్లు పంపిణీ

ప్రజాశక్తి మంగళగిరి

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ సహకారంతో నిర్వహిస్తున్న స్త్రీశక్తి కార్యక్రమం ద్వారా తాడేపల్లి పట్టణం, తాడేపల్లి రూరల్ మండలంలో కుట్టు మిషన్ శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు మంగళగిరి నియోజకవర్గ టీడీపీ కార్యాలయంలో నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి ఆధ్వర్యంలో శుక్రవారం సర్టిఫికెట్లు, కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. 54వ బ్యాచ్‌లో 60 రోజుల పాటు శిక్షణ పొందిన 70 మంది మహిళలకు కుట్టుమిషన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో మంగళగిరి నియోజకవర్గం తెలుగు మహిళ అధ్యక్షురాలు ఆరుద్ర భూలక్ష్మి, రాష్ట్ర అధికార ప్రతినిధి తమ్మిశెట్టి జానకీదేవి, రాష్ట్ర తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి ఆకుల జయసత్య, రాష్ట్ర తెలుగు మహిళ కార్యదర్శి వింజమూరి ఆషాబాల, నియోజకవర్గ తెలుగు మహిళ ప్రధాన కార్యదర్శి మంచికలపూడి వైష్ణవి, తాడేపల్లి పట్ణణ తెలుగు మహిళ అధ్యక్షురాలు అన్నే కుసుమ, తాడేపల్లి మండలం తెలుగు మహిళ అధ్యక్షురాలు బొర్రా కష్ణ వందన, తాడేపల్లి పట్టణ మాజీ మున్సిపల్ చైర్మన్ కొయ్యగుర మహాలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

కుట్టుమిషన్లను పంపిణీ చేస్తున్నటిడిపి నాయకులు

వడ్డేశ్వరంలో రంజాన్ కానుక అందజేత

ప్రజాశక్తి, తాడేపల్లి రూరల్

రాబోయే రంజాన్ మాసం ప్రారంభాన్ని పురస్కరించుకొని, శుక్రవారం ఎంటిఎంసీ పరిధిలోని వడ్డేశ్వరంలోని మూడు మసీదులకు, ఇమామ్, మౌజన్ లు ఏడుగురికి రంజాన్ కానుకగా నూతన వస్త్రాలను టిడిపి నాయకులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం వడ్డేశ్వరం గ్రామ సీనియర్ నాయకులు కాట్రగడ్డ మధుసూదనరావు, టిడిపి గ్రామ అధ్యక్షులు ఈపూరి బాబు, టిడిపి గ్రామ ప్రధాన కార్యదర్శి మద్దినేని సుబ్రమణ్యం, షేక్ నాగూర్ వలి, షేక్ ఇమాంస, పఠాన్ మస్తాన్వలి, కొండపాటి సురేష్, కామినేని సాంబశివరావు తదితరులు పాల్గొన్నారు.

సంకెళ్లతో రాజధాని మహిళా రైతుల నిరసన

ప్రజాశక్తి - తుళ్లూరు

చేతులకు సంకెళ్లతో రాజధాని మహిళా రైతులు నిరసన తెలిపారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని తుళ్లూరు రైతు దీక్షా శిబిరంలో మహిళా రైతులు చేతులకు సంకెళ్ళ మాదిరిగా నల్లటి వస్త్రాలను కట్టుకొని మోకాళ్ళపై కూర్చొని ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. 1543 రోజులుగా ఎలాంటి ఉత్సవాలు,పండుగలు చేసుకోకుండా దీక్షలు చేస్తుంటే ప్రభుత్వానికి చీమ కుట్టినట్లు కూడా లేదని, కుట్రలు, కుతంత్రాలు, నిర్బంధాలతో ఉద్యమాన్ని అణచి వేస్తుంటే మహిళా దినోత్సవం, మహా శివరాత్రి ఎలా జరుపుకుంటామని ప్రశ్నించారు. ఏకైక రాజధానిగా అమరావతిని కొనసాగించాలంటూ రైతులు, మహిళలు, రైతు కూలీలు చేస్తున్న దీక్షలు శుక్రవారం కూడా కొనసాగాయి. తుళ్లూరు, నెక్కల్లు, అనంతవరం, వెంకటపాలెం తదితర గ్రామాల్లో దీక్షలు సాగాయి.

మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

ప్రజాశక్తి-గుంటూరు

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శుక్రవారం స్థానిక కొత్తపేట మల్లయ్యలింగం భవన్ వద్ద ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య పతాకాన్ని జిల్లా అధ్యక్షు రాలు సంగిరెడ్డి వాణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాటా ్లడుతూ పాలకపక్షాలు మహిళల రక్షణ కోసం ఎన్ని కొత్త చట్టాలు తెచ్చినా మహిళలపై, ఆడపిల్లలపై అత్యా చారాలు అడుగడుగునా జరుగుతూనే ఉన్నాయన్నారు. బలమైన కఠిన చట్టాలు తీసుకొచ్చి అత్యాచారాల నుండి మహిళలను రక్షించాలని కోరారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని, మనువాద రాజకీయాలను ప్రతిఘటించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో మహిళా సమాఖ్య నగర కార్యదర్శి జి.లక్ష్మీ, యం.నాగలక్ష్మి, గంగాదేవి, సి.విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - మంగళగిరి

దేశంలో బిజెపి, రాష్ట్రంలో వైసిపి ప్రభుత్వాలు మహిళలపై అత్యాచారాలు జరుగుతుంటే చోద్యం చూస్తుందే తప్ప కఠిన శిక్షలు అమలు చేయడం లేదని ఆంధ్రప్రదేశ్ మహిళా సమైక్య రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గాభవాని ధ్వజమెత్తారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా శుక్రవారం మంగళగిరిలోని సిపిఐ కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆమె పాల్గొని ప్రసంగించారు. సమావేశానికి ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మంగళ గిరి నియోజకవర్గ అధ్యక్షురాలు లలితపద్మిని అధ్యక్షత వహించారు. నియోజకవర్గ మహిళా నాయకురాళ్లు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి దుర్గా భవానికి శాలువా కప్పి సన్మానం చేశారు. సమావేశంలో నియోజకవర్గ కార్యదర్శి జి శివకుమారి, పట్టణ అధ్యక్షురాలు చిన్ని శివమ్మ, చిన్ని విజయలక్ష్మి, కే సుకన్య, వి మరియమ్మ, దాసరి బేబీ, ఎం ఉమా, కె శివలీల, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి రంగంలోనూ ఉన్నత శిఖరాలు చేరుతున్న మహిళలు

ప్రజాశక్తి పొన్నూరు రూరల్

రంగం ఏదైనా ఉన్నత శిఖరాలను చేరుకుని పురుష శక్తికీ తామేమీ తీసిపోమని చాటి చెప్పే మహిళలందరికీ వైసిపి నియోజకవర్గ అభ్యర్థి అంబటి మురళీకృష్ణ మహిళ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. శుక్రవారం స్థానిక వైసీపీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తాము ఇంటికే పరిమితం కాదంటూ విద్య, వైద్యం, వ్యాపారాలు, రాజకీయాలు, క్రీడలు, బ్యాంకింగ్, అంతరిక్షం, టెక్నాలజీ వంటి పలు రంగాల్లో మహిళలు రాణిస్తూ మహిళా సాధికారత సాధన దిశగా అడుగులు వేస్తున్నారాని గుర్తు చేసారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మహిళా పక్షపాతి అని, నవరత్నాలతో మహిళకు పెద్దపీట వేశారని తెలిపారు. డాక్టర్ రూతు రాణి మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమం మహిళలతోనే ముడిపడి ఉందని తెలిపారు. అనంతరం మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కట్ చేశారు.

అంబేద్కర్ గురుకులాల్లో రేపు ప్రవేశాలకు పరీక్ష

ప్రజాశక్తి-గుంటూరు :గుంటూరు, పల్నాడు, బాపట్ల జిల్లాల్లోని అంబేద్కర్ గురుకులాల్లో ప్రవేశాలకు ఈనెల 10వ తేదీన ప్రవేశ పరీక్ష ఉంటుందని అంధ్రప్రదేశ్ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ ఎడ్యుకేషనల్ ఇన్‌స్టిట్యూషన్స్ జిల్లా కోఆర్డినేటర్ కె.పద్మజ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం గంటల నుండి మధ్యాహ్నం 12.30 గంటల వరకూ ఐదో తరగతి ప్రవేశపరీక్ష, అలాగే మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 4.30 గంటల వరకూ ఇంటర్మీడియట్‌కు ప్రవేశ పరీక్ష ఉంటుందన్నారు. కావున విద్యార్థులు సకాలంలో పరీక్షా కేంద్రాలకు చేరుకోవాలన్నారు.

లాప్‌టాప్ లను అందుకున్న విద్యార్థులతో డిఐజి రాజకుమారి

వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరితోనూ పంచుకోవద్దు

ఎపిఎస్‌పి బెటాలియన్ డిఐజి రాజకుమారి

ప్రజాశక్తి - తుళ్లూరు

విద్యార్థినీలు, మహిళలు వ్యక్తిగత సమాచారాన్ని ఎవ్వరితోనూ పంచు కోవద్దని, అది ఎంతో ప్రమాదకరమని డిఐజి, ఎ పి ఎస్ పి బెటాలియన్ మంగళగిరి డిఐజి బురుగు రాజకుమారి చెప్పారు. రాజధాని అమరావతి లోని విఐటి విశ్వవిద్యాలయంలో శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిధిగా హాజరైన రాజకుమారి మాట్లాడుతు సామాజిక, ఆర్థిక రంగాలలో మహిళా సాధికారికత గురించి వివరించారు. విద్యార్థినిలు, మహిళలు సోషల్ మీడియాలో వ్యక్తిగత సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోవద్దని చెప్పారు. రాష్ట్ర పోలీస్ శాఖ అభివృద్ధి చేసిన దిశ యాప్‌ని అందరూ తమ ఫోన్లలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని సూచించారు. విఐటి విశ్వవిద్యాలయంలో ప్రస్తుతం ఉన్న 33 శాతం మహిళా విద్యార్థుల సంఖ్యను రాబోయే కాలంలో 50 శాతానికి పెంచేందుకు విశ్వవిద్యాలయం యాజమాన్యం తప్పనిసరిగా చొరవ తీసుకోవాలని ఆమె కోరారు. ఈ సందర్భంగా ఆమె చేతుల మీదుగా స్టార్ స్కీమ్ విశ్వవిద్యాలయంలో ఉచిత విద్యను అభ్యసిస్తున్న 48 మంది విద్యార్థులకు ఉచిత ల్యాప్ టాప్‌లను అందజేశారు. విశ్వ విద్యాలయ రిజిస్ట్రార్ డాక్టర్ జగదీశ్ చంద్ర ముదిగంటి మాట్లాడుతూ అంతర్జాతీయ మహిళా దినోత్సవం చరిత్రను, ప్రాముఖ్యతను వివరించారు. వైస్ ఛాన్సలర్ డాక్టర్ ఎస్.వి. కోటా రెడ్డి మాట్లాడుతూ, మహిళలకు విశ్వవిద్యాలయ అడ్మిషన్లలో అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నామని చెప్పారు. 2017 సంవత్సరంలో విఐటీ - ఏపి విశ్వవిద్యాలయం క్యాంపస్ కేవలం 8 శాతం మహిళా విద్యార్థులతో ప్రారంభమైందని, ఇది ఇప్పుడు 33శాతంకి పెరిగిందని,త్వరలోనే 50 శాతానికి చేరుతుందని ఆశిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో స్టూడెంట్ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఖాదీర్ పాషా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మజ్జిగ, ఆహారం పంపిణీ చేస్తున్న సిబ్బంది

శైవక్షేత్రాల వద్ద వేద సీడ్స్ ఆహారం, మజ్జిగ పంపిణీ

ప్రజాశక్తి-గుంటూరు

మహాశివరాత్రి సందర్భంగా పల్నాడు, గుంటూరు జిల్లాల్లోని ప్రముఖ శైవక్షేత్రాలు అయిన కోటప్పకొండ, సత్రశాల, దేవస్థానాల వద్ద యాత్రికులకు వేద సీడ్స్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ పి.చంద్రశేఖర్, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ తులసి ధర్మచరణ్ సూచనల మేరకు సంస్థ సిబ్బంది మంచినీరు, మజ్జిగ, పులిహోర, పెరుగన్నం పంపిణీ చేశారు. ప్రతి ఏడాది యాత్రికుల సౌకర్యార్థం పలు సేవా కార్యక్రమాలు నిర్వహిస్తామని సంస్థ జిఎం దావులూరి నాగబాబు తెలిపారు. కార్యక్రమంలో పిడిఒ హెచ్ చక్రపాణి, మేనేజర్ సుబ్రహ్మణ్యం, రమేష్, అజార్‌నాయుడు, శ్రవణ్‌కుమార్, సిబ్బంది అనిల్‌కుమార్, గోపి, వెంకటేష్, బ్రహ్మయ్య తదితరులు పాల్గొన్నారు.

తియ్యని గతమైన బసవన్న

వాయిద్యానికి అనుకూలంగా గజ్జెల కాళ్లతో నత్యం.. ముందు కాళ్లు వంచి నమస్కరించడం దరిమిలా పండగ సందళ్లకు చిహ్నంగా ఒ వెలుగు వెలిగిన గంగిరెద్దుల ప్రదర్శన నేడు యాచన దుస్థితికి దిగజారింది.. పండుగ రోజుల తోపాటు రైతుల పంటలు ఇళ్లకే చేర్చుకునే కాలాల్లో గ్రామసీమలతోపాటు ఇళ్లు, దుకాణాల ముందు డూడూ బసవన్నలు పెట్టే నమస్కారాలను చూసి జనం సంతోషంగా తిలకించేవారు.. ఆ సంతోషాలే గంగిరెద్దులను పోషించే వృత్తిదార్ల కుటుంబాల పొట్ట నింపేవి. అదంతా తియ్యని గతమైంది.. ప్రస్తుతం ఈ వృత్తిదార్ల జీవనం కష్టంగాను, రోడ్లెక్కి యాచించే దయనీయంగానూ మారింది.

నరసరావుపేట పట్టణంలో గంగిరెద్దుల ప్రదర్శనలో వృత్తిదార్లు

- **పండగ సందడి నుండి యాచక స్థాయికి దిగజారిన సంస్కృతి**
- **ఆదరణ కరువైన గంగిరెద్దుల ప్రదర్శన**
- **ఇతర వృత్తుల్లో ఉపాధిని వెదుక్కుంటున్న పోషకులు, వృత్తిదార్లు**

ప్రజాశక్తి-పల్నాడు జిల్లా :బసవా... అయ్యగారికి దండం పెట్టు.. అమ్మగారికి దండం పెట్టు.. అంటూ పల్లెల్లో సందడి చేసే గంగిరెద్దుల విన్యాసాలు కనుమరుగవుతున్నాయి. గతంలో సంక్రాంతి నేపథ్యంలో గ్రామాల్లో కనిపించే గంగిరెద్దుల ప్రదర్శనలు ప్రస్తుతం పండుగా పబ్బం అనేది లేకుండా ఉపాధి కోసం రోడ్లపై ప్రదర్శనలు ఇస్తున్నారు. గంగిరెద్దుల కుటుంబాలు ఆదరణ లేక వలస పోతుండగా పశు పోషణ భారంగా మారడంతోపాటు ప్రభుత్వ పరంగా వృత్తిదార్లకు గుర్తింపు లేకపోవడంతో వృత్తిని వదిలేస్తున్నారు. నేటి తరం చిన్నారులు గంగిరెద్దుల విన్యాసాలను ప్రత్యక్షంగా చూసే అవకాశమూ ఉండడం లేదు. టీవీలు, ఫోన్లలో చూసుకోవాల్సిందే. ఒకప్పుడు గంగిరెద్దులను అలంకరించిన తీరు ప్రత్యేక ఆకర్షణగా ఉండేది. ఇదే సమయంలో వాటి పోషకులు వివిధ రకాల వస్త్రాలంకరణతో పల్లెలకు వచ్చి సంగీత వాయిద్యాలు, విన్యాసాలతో చూపరులను ఆకట్టుకునేవారు. రైతులు తమ స్తోమత కొద్దీ ఇచ్చే ధాన్యం, తవుడు, బియ్యంతో పాటు పాత బట్టలను సంతోషంగా స్వీకరించి మంచి జరగాలంటూ బసవన్నలతో తలలూపించి జనాల్ని సంతృప్తి పరచేవారు. ప్రజలను వినోదపరిచే, ఆనందింపజేసే కళారూపంగా గంగిరెద్దులు ప్రదర్శన ఖ్యాతి గడిచింది. రెండు మూడు కుటుంబాలు కలిసి గంగిరెద్దుల మేళాల బృందంగా ఏర్పడి గ్రామాలకు వెళ్లేవారు. కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక గుడారాలు వేసుకొని గ్రామాల్లో ప్రదర్శనలు ఇచ్చేవారు. కొంతమంది ప్రత్యేకంగా తమ ఇళ్లల్లో గంగిరెద్దుల ప్రదర్శనలు ఏర్పాటు చేసుకోవడం వారి హోదాకు చిహ్నంగా ఉండేది. ఇప్పుడివన్నీ పోయి వృత్తిదార్లకు కష్టాలు వచ్చిపడ్డాయి. కొంతమంది ఈ వృత్తిని వదిలేయగా, మరికొంతమంది వీలున్నప్పుడల్లా రోడ్లు పట్టుకుని తిరుగుతూ తమ జీవనోపాధిని నెట్టుకొస్తున్నారు.

ఆదరణ లేక వృత్తిని వదిలేస్తున్నాం

తెరుమల అంకాలు, ఊసా గురవయ్య, ఉప్పెరపాలెం, వినుకొండ మండలం

ఈ ఏడాది వ్యవసాయ రంగం ఆశాజనకంగా లేకపోవడం పల్లెలో రైతుల పరిస్థితి అంతంత మాత్రంగానే ఉంది. అందువల్ల మాకు కూడా అదరణ కరువైంది. మా గ్రామంలో 60 మందికి పైగా గంగిరెద్దులను ఆడించేవారున్నారు. వీరంతా ఇప్పుడు ఆ వృత్తిని వదిలేసి ఇతర రంగాల్లో ఉపాధిని వెదుక్కుంటున్నారు. కొంత మంది ఈ వృత్తిపై మమకారంతో వదిలేయలేక తెలంగాణ, తమిళనాడు, కర్ణాటక రాష్ట్రాలకు వెళుతున్నాం. ఇతర భాషలు రాకపోవడం వల్ల ఆయా ఇబ్బందులు పడుతున్నాం. తెలుగు సంస్కృతిని ఎన్నో కష్టనష్టాలకోర్చి కొనసాగిస్తున్న మమ్మల్ని ప్రభుత్వాలు ఆదుకోవాలి.

మతోన్మాద బిజెపి, మద్దతుదారులను ఓడించాలి

తల్లం బ్రహ్మయ్య వర్ధంతి సభలో సిపిఎం గుంటూరు, పల్నాడు జిల్లా కార్యదర్శులు పాశం రామారావు, గుంటూరు విజయకుమార్ పిలుపు

ప్రజాశక్తి - అమరావతి రూరల్

సిపిఎం నాయకులు, మాజీ సర్పంచ్ తల్లం బ్రహ్మయ్య ఆశయాలను, లక్ష్యాలను ముందుకు తీసుకు వెళ్లడమే ఆయనకు అర్పించే నివాళి అని వక్తలు పేర్కొన్నారు. శుక్రవారం అమరావతిలోని సిపిఎం కార్యాలయంలో తల్లంబ్రహ్మయ్య 23వ సంస్మరణ సభ సిపిఎం నాయకులు బిసూరిబాబు అధ్యతన నిర్వహించారు. తొలుత బ్రహ్మయ్య చిత్ర పటానికి సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయకుమార్ పూలమాలవేసి నివాళులర్పించారు. 'భారత రాజ్యాంగం- సవాళ్లు' అంశంపై నిర్వహించిన సభలో సిపిఎం గుంటూరు జిల్లా కార్యదర్శి పాశం రామారావు మాట్లాడారు. తల్లం బ్రహ్మయ్య గ్రామ సర్పంచ్‌గా, కార్మిక సంఘ నాయకునిగా గ్రామాన్ని అభివృద్ధి చేయడమే కాక, పొగాకు కార్మికుల సమస్యలపై ఆందోళన చేశారని, రైతులకు గిట్టుబాటు ధర ఇవ్వాలని పోరాటాలు నడిపారని తెలిపారు. గ్రామానికి సొంతంగా పంచాయతీ కార్యాలయం లేని పరిస్థితులలో సొంత నిధులతో పంచాయతీ కార్యాలయం నిర్మించారని, గ్రామంలో లైబ్రరీ ఏర్పాటు వంటి అనేక కార్యక్రమాలు చేసారని అన్నారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తరువాత రాజ్యాంగంలోని మౌళిక సూత్రాలకు విరుద్ధంగా వ్యవహరిస్తుందని, అ ంబేద్కర్ రూపొందించిన లౌకిక రాజ్యాంగ స్ఫూర్తికి తూట్లు పొడుస్తుందని చెప్పారు. బిజెపి అధికారంలోని వచ్చాక వివిధకులాలు, మతాలు మధ్య ఉన్మాదాన్ని రెచ్చగొడుతుందని, ప్రజల ఐక్యతను విచ్ఛిన్నం చేస్తుందని చెప్పారు. రాజ్యాంగంలోని సమైఖ్యస్ఫూర్తికి విరుద్ధంగా రాష్ట్రాల హక్కులను కాలరాస్తూ అధికారాలన్నీ కేంద్రం గుప్పెట్లోకి తీసుకుంటుందని తెలిపారు. పల్నాడు జిల్లా కార్యదర్శి గుంటూరు విజయ కుమార్ మాట్లాడుతు బిజెఎ అధికారంలోకి వచ్చాక భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన ప్రభుత్వ రంగ సంస్థలను కారు చౌకగా కార్పొరేట్ సంస్థలకు అప్పగిస్తూ రాజ్యాంగంలో పొందుపరచిన రిజర్వేషన్లకు తిలోదకాలు ఇస్తుందని చెప్పారు. ప్రభుత్వ రంగ సంస్థలను కాపాడు కోవాలనికోరారు. పెట్రోలు, డీజిల్, వంటగ్యాస్ ధరల పెరు గుదల ప్రజలను ఇబ్బందు లకు గురి చేస్తున్నాయని, నానాటికి ఉపాధి అవకాశాలు తగ్గిపోతు న్నాయని చెప్పారు. విద్యను ప్రైవేటీకరిస్తూ పేదలకు విద్యను దూరం చేస్తుందని చెప్పారు. ఈ విధానాలకు వ్యతిరేకంగా ఐక్యంగా ఉద్యమించాలని పిలుపునిచ్చారు. కేంద్ర ఫ్రభుత్వం నూతన వ్యవసాయ చట్టాల పేరుతో వ్యవసాయ రంగాన్ని కార్పొరేట్‌సంస్థలకు అప్పగిస్తుందని, వ్యవసాయ రంగాన్ని కాపాడాలని ఆందోళన చేస్తున్న రైతాంగంపై నిర్భంధాన్ని ప్రయోగిస్తుం దని చెప్పారు. రాష్ట్రంలోని అధికార ప్రతిపక్షాలు బిజెపికి అంటకాగుతున్నాయని, కేంద్రంలో బిజెపిని, రాష్ట్రంలో వైసిపి, టిడిపి, జనసేన పార్టీ లను ఓడించి వామపక్ష లౌకిక ప్రజాతంత్ర శక్తు లకు మద్దతునివ్వాలని కోరారు. తల్లం బ్రహ్మయ్య కుటుంబ సభ్యులు తల్లం బంగా రయ్య, కాశయ్య, సిపిఎం పల్నాడు జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి రవిబాబు, అంగన్వాడి వర్కర్స్ అండ్ హెల్పర్స్ జిల్లా అధ్యక్షురాలు గుంటూరు మల్లేశ్వరి ప్రసంగించారు. సభలో సిపిఎం నాయకులు వై కృష్ణ, జి కోటేశ్వరరావు, సయ్యద్ మెహిద్దీన్ వలి, బాబురావు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న పాశం రామారావు

మాట్లాడుతున్న గుంటూరు విజయకుమార్